


TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

బుధవారం జూలై 10,2024



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

అక్షర విజేత

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.

www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.



సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమాం బుధవారం జూలై 10,2024 పేజీలు :8 వెల :రూ 6/-


# నిరుద్యోగులతో రాజకీయాలా?!

## జీవితాలతో భారాస ఆటలాడుకుంటోంది

'అక్షర విజేత తెలంగాణ స్టేట్

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పర్యటించిన ఆయన ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాయని, మిగిలినవి స్థానిక సంస్థల ఎన్నికలేనని అన్నారు. "హుజూరాబాద్ అసెంబ్లీ స్థానానికి నాడు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 3వేల ఓట్లే వస్తే భారాస నాయకులు.. రేవంత్‌రెడ్డి పని అయిపోయిందని సంబరపడ్డారు. ఇప్పుడు భారీగా ఓట్ల శాతం సాధించటంతో పాటు బూర్గుల రామకృష్ణారావు తర్వాత పాలమూరు బిడ్డ మరోసారి సీఎం అయ్యే అవకాశం వచ్చిందంటే అది కార్యకర్తల కృషి ఫలితమే. గతేడాది నుంచి కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలను భుజాలపై మోసి అభ్యర్థుల విజయానికి తీవ్రంగా శ్రమించారు. ఇక స్థానిక సంస్థల్లో సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులుగా, ఎంపీపీలుగా, జడ్పీ ఛైర్మన్లుగా, పుర కౌన్సిలర్లుగా, ఛైర్మన్లుగా కార్యకర్తలను గెలిపించే బాధ్యత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ, ఇతర నాయకులు తీసుకుంటారు. ఇందుకు నేను రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తా" అని సీఎం తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా మూడేళ్లు పూర్తి చేసుకున్నానని, ఇన్నాళ్లు తనకు సంపూర్ణ సహకారాన్ని అందించారని పేర్కొంటూ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాలను తెలుసుకోవడానికే ఈ సమావేశంకార్యకర్తల కష్టసుఖాలను తెలుసుకోవడానికి, నేరుగా మాట్లాడడానికే ఎమ్మెల్యేలకు చెప్పి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. "గత ఎన్నికల్లో పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టించి పని చేసేవారికి నామినేటెడ్ పోస్టులు ఇస్తాం. తాజాగా 35 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించాం. అందులో పైరవీకారులు లేరు. ఎమ్మెల్యేలుగా పోటీచేయాలని భావించినా టికెట్ రాని వాళ్లను, అనేక ఏళ్ల నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేసిన వారిని, అభ్యర్థుల విజయానికి పాటుపడిన నేతలనే ఎంపిక చేశాం. ఇప్పుడు జిల్లా స్థాయిలోని గ్రంథాలయ సంస్థ, మార్కెట్ కమిటీ, దేవాదాయ, వక్ఫ్‌బోర్డు, మిగతా 2 పేజీలో

# చిన్నచిన్న పొరపాట్లు చేశాం

## ప్రజా సంబంధాల్లో కొంత గ్యాప్ వచ్చింది

'అక్షర విజేత తెలంగాణ స్టేట్

"తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అహంకారంతో ఓడిపోయామన్న అభిప్రాయంతో నేను ఏకీభవించను. మేమంటే పడనివాళ్లు అలా దుష్ప్రచారం చేశారు. పదేళ్లలో ప్రభుత్వపరంగా ఏ కొలమానంలో చూసినా మేం టాప్‌లో ఉన్నాం. ఆ విషయంలో మమ్మల్ని ఢీకొనలేక.. అహంకారం అని, అందుబాటులో ఉండరని ప్రచారం సృష్టించారు" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. నాలుగు రోజులుగా దిల్లీలో ఉన్న ఆయన మంగళవారం విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. తెరాస పేరును భారాసగా మార్చడం వల్ల నష్టం వచ్చిందని తాను భావించడం లేదన్నారు.

**తొత్తుల్ని పైన కూర్చోబెట్టి ఎత్తులు**

"తెలంగాణలో నాయకత్వం బలంగా ఉండటం ఇష్టం లేనివారు కేసీఆర్, కేటీఆర్‌లకు అహంకారం అని ప్రచారం చేశారు. కేసీఆర్ ఎవరికీ లొంగని వ్యక్తి కనుక.. ఆయన్ను తొక్కడానికి తొత్తుల్ని పైన కూర్చోబెట్టి అలా ఎత్తులు వేశారు. మేం అహంకారం చూపెట్టి ఉంటే యూట్యూబ్‌లో మాపై అడ్డగోలు ప్రచారం చేసిన, దుర్భాషలాడిన వాళ్లను వదిలిపెట్టేవాళ్లమా? హైదరాబాద్, తెలంగాణ బాగుండాలని కోరుకోవడం అహంకారమా? ఆత్మవిశ్వాసానికి, అహంకారానికి తేడా తెలియకపోతే ఎలా?

**ప్రజల తప్పు లేదు...**

మా ఓటమికి మూడు, నాలుగు కారణాలున్నాయి. అభ్యర్థులను మార్చి ఉంటే గెలిచేవారా అంటే.. ఏపీలో జగన్ చాలామంది అభ్యర్థులను మార్చారు. అయినా వైకాపా ఓడిపోయిందిగా! ఎన్నికల్లో గెలవడానికి ఒక్క సూత్రం అంటూ ఉండదు. అది తెలిసి ఉంటే ప్రశాంత్‌కిశోర్ లాంటి వారి హవా నడుస్తుండేది. కొన్ని విషయాల్లో చిన్నచిన్న పొరపాట్లు చేశాం. ఇందులో ప్రజల తప్పు లేదు. మాకు




ఓటేయకపోవడం ప్రజల తప్పు అని ఎవరైనా అంటే అది సరికాదు. కొన్ని విషయాల్లో మా వైఖరి మార్చుకొని ఉండాలన్నది 100% నిజం.

**మాకు, వాళ్లకు 21 సీట్లే తేడా**

మాకు అసెంబ్లీ ఎన్నికల్లో 38% ఓట్లు వచ్చాయి. మాకు, కాంగ్రెస్‌కు మధ్య కేవలం 4 లక్షల ఓట్లు, 21 సీట్లు మాత్రమే వ్యత్యాసం. ఎన్నో విషయాల్లో విజయాలు సాధించినా ప్రజా సంబంధాల విషయంలో ఎక్కడో కొంత గ్యాప్ వచ్చింది. మేం చేసినదాన్ని సరిగా ప్రచారం చేసుకోలేకపోయాం. నా ధోరణి (యాటిట్యూడ్) 2014లో ఎలా ఉందో ఇప్పుడూ అలాగే ఉంది. అప్పట్లో అదే గెలిపించింది. 2023లో ఎందుకో సాధ్యం కాలేదు. ఇప్పటికీ కేసీఆరే పెద్ద నాయకుడు ఎవరు అంగీకరించినా, అంగీకరించక మిగతా 2 పేజీలో

# సిరాజ్ కు సర్కార్ కానుక

## సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం: సీఎం రేవంత్

'అక్షర విజేత తెలంగాణ స్టేట్



టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టు సభ్యుడు, పేసర్ మహ్మద్ సిరాజ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో దేశానికి, రాష్ట్రానికి సిరాజ్ పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చాడ ని సీఎం ప్రశంసిం చారు. ప్రపంచకప్ విజయానంతరం హైదరాబాద్ చేరుకున్న సిరాజ్.. మంగళవారం ఉదయం ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా సిరాజ్‌ను సీఎం సన్మానించారు. అంతర్జాతీయ క్రికెట్లో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ.. అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా పేరు సంపాదించుకున్నాడంటూ సిరాజ్‌కు కితాబిచ్చారు. సిరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉద్యోగం, ఇంటి స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో లేదా చుట్టుపక్కల ప్రాంతాల్లో అందుకు అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని.. ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# డీజీపీగా జితేందర్! నేడు ఉత్తర్వుల జారీ

'అక్షర విజేత తెలంగాణ స్టేట



తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్ నియామకం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బుధవారం ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెలియవచ్చింది. వాస్తవానికి మంగళవారమే ఉత్తర్వులు వెలువడాల్సి ఉన్నా.. సీఎం మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన కారణంగా వాయిదా పడినట్లు తెలిసింది. ఈ ఉత్తర్వులు వెలువడితే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం నియమించిన తొలి డీజీపీ జితేందర్ కానున్నారు. ప్రస్తుతం ఆయన డీజీపీ హోదాలోనే హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. అలాగే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

**నిర్మల్ ఏఎస్పీ నుంచి డీజీపీ దాకా..**

పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పనిచేసిన అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు. అప్పట్లో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా ఉన్నారు. తర్వాత దిల్లీ సీబీఐలో.., 2004-06 వరకు గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. అనంతరం డీఐజీగా పదోన్నతి పొంది విశాఖపట్నం రేంజ్‌లో బాధ్యతలు నిర్వర్తించారు. అప్పాలో కొంతకాలం పనిచేసి తెలంగాణ ఉద్యమం సమయంలో వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ సీఐడీ, ఎంక్వయిరీ కమిషన్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం హైదరాబాద్ కమిషనరేట్‌లో ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా పనిచేశారు. తర్వాత తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీగా, జైళ్లశాఖ డీజీగా పనిచేశారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆయన 2025 సెప్టెంబరులో పదవీవిరమణ చేయనున్నారు. ఇప్పుడుమిగతా 2 పేజీలో

# బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో తోపులాట

## మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మిలకు చేదు అనుభవం

'అక్షర విజేత తెలంగాణ స్టేట్



హైదరాబాద్ బల్కంపేటలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారి కల్యాణోత్సవానికి హాజరైన హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి లకు చేదు అనుభవం ఎదురైంది. కల్యాణోత్సవ వేదిక వద్దకు ఏర్పాటు చేసిన వీవీఐపీ మార్గంలో ఉదయం 10 గంటలకు మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మి కలిసి వచ్చారు. అంతకుముందే దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెంట పోలీసు అధికారులు లోపలికి వెళ్లడంతో.. పొన్నం, మేయర్‌లను ఆహ్వానించేందుకు అక్కడ అధికారులు కనిపించలేదు. పొన్నం ప్రభాకర్, విజయలక్ష్మిలు ఆలయంలోకి వెళ్లే సమయంలో భక్తుల రద్దీతో తీవ్ర మిగతా 2 పేజీలో

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION

# నిరుద్యోగులతో రాజకీయాలా

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానిక సంస్థలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పర్యటించిన ఆయన ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాయని, మిగిలినవి స్థానిక సంస్థల ఎన్నికలేనని అన్నారు. "హుజూరాబాద్ అసెంబ్లీ స్థానానికి నాడు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు 3వేల ఓట్లే వస్తే భారాస నాయకులు.. రేవంత్‌రెడ్డి పని అయిపోయిందని సంబరపడ్డారు. ఇప్పుడు భారీగా ఓట్ల శాతం సాధించటంతో పాటు బూర్గుల రామకృష్ణారావు తర్వాత పాలమూరు బిడ్డ మరోసారి సీఎం అయ్యే అవకాశం వచ్చిందంటే అది కార్యకర్తల కృషి ఫలితమే. గతేడాది నుంచి కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలను భుజాలపై మోసి అభ్యర్థుల విజయానికి తీవ్రంగా శ్రమించారు. ఇక స్థానిక సంస్థల్లో సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులుగా, ఎంపీపీలుగా, జడ్పీ ఛైర్మన్లుగా, పుర కౌన్సిలర్లుగా, ఛైర్మన్లుగా కార్యకర్తలను గెలిపించే బాధ్యత పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ, ఇతర నాయకులు తీసుకుంటారు. ఇందుకు నేను రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తా" అని సీఎం తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా మూడేళ్లు పూర్తి చేసుకున్నానని, ఇన్నాళ్లు తనకు సంపూర్ణ సహకారాన్ని అందించారని పేర్కొంటూ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తల కష్టసుఖాలను తెలుసుకోవడానికే ఈ సమావేశం

కార్యకర్తల కష్టసుఖాలను తెలుసుకోవడానికి, నేరుగా మాట్లాడడానికే ఎమ్మెల్యేలకు చెప్పి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. "గత ఎన్నికల్లో పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టించి పని చేసేవారికి నామినేటెడ్ పోస్టులు ఇస్తాం. తాజాగా 35 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించాం. అందులో పైరవీకారులు లేరు. ఎమ్మెల్యేలుగా పోటీచేయాలని భావించినా టికెట్ రాని వాళ్లను, అనేక ఏళ్ల నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేసిన వారిని, అభ్యర్థుల విజయానికి పాటుపడిన నేతలనే ఎంపిక చేశాం. ఇప్పుడు జిల్లా స్థాయిలోని గ్రంథాలయ సంస్థ, మార్కెట్ కమిటీ, దేవాదాయ, వక్ఫ్‌బోర్డు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల్లో నామినేటెడ్ పోస్టులకు పార్టీ కోసం కష్టపడిన వారినే ఎంపిక చేద్దాం. ఇందుకు ఎమ్మెల్యేలు కసరత్తు చేయాలి.

**నిరుద్యోగులకు భారాస తీవ్ర అన్యాయం చేసింది**

పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన భారాస.. ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసింది. ఇప్పుడు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. డిసెంబరు 9వ తేదీ నాటికి గ్రూప్ 1, 2, 3, 4 పోస్టులు, డీఎస్సీ ద్వారా 11,500 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకున్నాం. ఉద్యోగాలు ఇస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే భారాస నేతలు కేటీఆర్, హరీశ్‌రావు పోటీ పరీక్షలు వాయిదా పడాలని కుట్రలు పన్నుతున్నారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఏవేవో అభ్యంతరాలు తెలియజేస్తున్నారు. యువతను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారు. వారిద్దరు యువతను రెచ్చగొట్టడం వల్లే గతంలో చాలా మంది పేదల పిల్లలు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. ఆ నేతల కుటుంబాలు మాత్రం బాగున్నాయి.



ఇప్పుడు భారాస బలహీన పడింది. దాంతో వారు మళ్లీ యువతను రెచ్చగొడుతున్నారు. అందుకే నేను వారికి సవాల్ విసురుతున్నా. యువతను వాడుకోకుండా ఆ ఇద్దరు నేతలు ఓయూ ఆర్ట్స్ కళాశాల ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తారా" అని సీఎం ప్రశ్నించారు. దిల్లీలో కేటీఆర్, హరీశ్‌రావు... ప్రధాని మోదీని కలవాలని నాలుగురోజులుగా చక్కర్లు కొడుతున్నారని ఆరోపించారు.

**తెలంగాణ సమాజానికి కేసీఆర్ క్షమాపణ చెప్పాలి**

భారాస ఎమ్మెల్యేలను కాంగ్రెస్ వారు అక్రమంగా తీసుకుంటున్నారని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించటం దారుణమని సీఎం అన్నారు. ఆయన పదేళ్లలో రెండుసార్లు సీఎంగా పాలించారని, ఎన్నికలు పూర్తయిన నెల వ్యవధిలోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నాడు లాక్కుపోలేదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు భారాస, భాజపా పన్నిన కుట్రలను భగ్నం చేసి ప్రజాపాలనను అందించే సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే పదేళ్ల నుంచి అభివృద్ధి చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారని, ఇప్పుడు తమ ప్రభుత్వం పనిచేస్తుంటే కాళ్లలో కట్టె పెట్టినట్లు కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ సమాజానికి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**త్వరలో డీసీసీ పదవుల భర్తీ**

పార్టీలో నిబద్ధతతో పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని రేవంత్‌రెడ్డి అన్నారు. త్వరలో పీసీసీ అధ్యక్షుని నియామకం జరుగుతుందని, తర్వాత డీసీసీ పదవుల భర్తీ ఉంటుందని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలతో మంగళవారం కలెక్టరేట్‌లో రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్య పరిష్కారానికి సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కమిటీలు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో పని చేయాలన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, 19వేల మందిని బదిలీ చేశామన్నారు. రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా బదిలీలు జరిగాయన్నారు. గ్రూప్ పరీక్షలను జాబ్ క్యాలెండర్ ప్రకారం భర్తీ చేస్తామన్నారు.

**పలువురు కోచింగ్ కేంద్రాల నిర్వాహకులు పరీక్షలను వాయిదా వేయాలని మా చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు.**

పరీక్షలను వాయిదా వేస్తే రూ.వేలల్లో అప్పులు చేసి గ్రామాల నుంచి వచ్చి కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటున్న నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఈ విషయాన్ని పార్టీ శ్రేణులు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని కోరుతున్నా.

# బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో తోపులాట

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్ బల్కంపేటలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారి కల్యాణోత్సవానికి హాజరైన హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మిలకు చేదు అనుభవం ఎదురైంది. కల్యాణోత్సవ వేదిక వద్దకు ఏర్పాటు చేసిన వీవీఐపీ మార్గంలో ఉదయం 10 గంటలకు మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మి కలిసి వచ్చారు. అంతకుముందే దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెంట పోలీసు అధికారులు లోపలికి వెళ్లడంతో.. పొన్నం, మేయర్‌లను ఆహ్వానించేందుకు అక్కడ అధికారులు కనిపించలేదు. పొన్నం ప్రభాకర్, విజయలక్ష్మిలు ఆలయంలోకి వెళ్లే సమయంలో భక్తుల రద్దీతో తీవ్ర తోపులాట జరిగింది. ఈ సమయంలో ఇద్దరూ కిందపడినంత పనైంది. దీంతో మంత్రి, మేయర్‌లు లోపలికి వెళ్లకుండా అక్కడే కూర్చుండిపోయారు. నగర పోలీసు కమిషనర్‌కు ఫోన్ చేసి అసహనం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఇతర పోలీసులు నచ్చజెప్పడంతో కల్యాణోత్సవ వేదిక వద్దకు వెళ్లి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ఉన్న మంత్రి సురేఖతో కలిసి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. తర్వాత మంత్రి పొన్నం విలేకరులతో మాట్లాడుతూ నిర్వహణ లోపం కొట్టొచ్చినట్టు కనిపించిందన్నారు.

**మహిళా టీవీ రిపోర్టర్‌కు అవమానం**

కల్యాణోత్సవాన్ని కవర్ చేసేందుకు మీడియా ప్రతినిధులకు పాస్‌లు ఉన్నప్పటికీ పోలీసులు వారిని లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఓ టీవీ మహిళా రిపోర్టర్ పట్ల విధుల్లో ఉన్న ఎస్సై ఒకరు అవమానకరంగా వ్యవహరించారు. తాను జర్నలిస్టునని, లోనికి అనుమతించాలని అక్కడ విధుల్లో ఉన్న ఎస్సైను ఆమె అభ్యర్థించారు. గర్భిణినని చెప్పినా వినలేదు. గర్భిణి అనేందుకు సాక్ష్యం చూపాలంటూ ఎస్సై అసభ్యంగా వ్యవహరించారంటూ బాధితురాలు మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మిల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కుట్రకోణంపై నివేదిక కోరిన మంత్రి సురేఖ**

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో జరిగిన ఘటనల్లో కుట్రకోణం ఉందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆలయంలో తొక్కిసలాట, మేయర్ విజయలక్ష్మి కింద పడబోవడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణించాలన్నారు.

# చిన్నచిన్న పొరపాట్లు చేశాం

## ప్రజా సంబంధాల్లో కొంత గ్యాప్ వచ్చింది

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

**ఇప్పటికీ కేసీఆరే పెద్ద నాయకుడు**

ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా ఇప్పటికీ తెలంగాణలో కేసీఆరే పెద్ద నాయకుడు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా రెండుసార్లు అధికారాన్ని చేపట్టారు. ఇప్పుడు కిందపడ్డాం. దులుపుకొని లేచి మళ్లీ పరుగెత్తాలి. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో అభ్యర్థులను కాకుండా మోదీని చూసి ఓటేశారు. అందువల్లే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడిపోయినవారు కూడా ఎంపీలుగా గెలిచారు.

**అంశాలవారీగా మద్దతు**

రాజ్యసభలో కేంద్రానికి అంశాలవారీగా మద్దతిస్తాం. ఇప్పటివరకు అదే పద్ధతి అనుసరిస్తూ వచ్చాం. ఇకముందూ అలాగే ఉంటాం. కాంగ్రెస్ కూడా ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వ బిల్లులకు మద్దతు పలికింది. అంతమాత్రాన ఆ రెండు పార్టీలూ ఒక అవగాహనకు వచ్చాయని చెప్పలేం. భాజపా-భారాస కుమ్మక్కయ్యాయన్న ఆరోపణల్లో నిజం లేదు.

**ఏపీలో ఆశ్చర్యకరంగా ఫలితాలు**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు మా అవగాహనకు అతీతంగా జరిగాయి. పేదలకు జగన్ చాలా సంక్షేమ పథకాలు అమలుచేశారు కాబట్టి ఆయన వైపు మొగ్గు ఉంటుందని మాకు రిపోర్ట్ వచ్చింది. అదే మేం చెప్పాం. కానీ ఫలితాలు ఆశ్చర్యకరంగా వచ్చాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు అంతా ఒకవైపు అయింది. పవన్‌కల్యాణ్, భాజపా, తెదేపాలు వేర్వేరుగా పోటీచేసి ఉంటే భిన్నంగా ఉండేదేమో! నా మిత్రుడు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి రోజూ ప్రజల్లో ఉండేవారు. అయినా ఓడిపోయారు. అందువల్ల ఎమ్మెల్యేలు జనాల్లో లేకపోవడంవల్ల ఓడిపోయారని చెప్పడానిక్కూడా వీల్లేదు. ఎన్నికల ఫలితాలకు.. అభివృద్ధికి, సంక్షేమానికి సంబంధం లేదని అర్థమైంది.

**రెండు రాష్ట్రాలకు చంద్రబాబు ఎక్కువ నిధులు తేవాలి**

అయిదేళ్ల క్రితం చంద్రబాబు పనైపోయిందన్నారు. ఇప్పుడు ఆయన మళ్లీ గెలిచారు. దిల్లీలో ఎక్కడచూసినా ఆయన పోస్టర్లే కనిపిస్తున్నాయి. చంద్రబాబు, రేవంత్‌రెడ్డిల మధ్య సమావేశాన్ని ముఖ్యమంత్రుల మధ్య జరిగిందిగానే చూడాలి. చంద్రబాబు ఇప్పుడు ఎన్డీయేలో కీలకంగా ఉన్నారు కాబట్టి తెలుగు రాష్ట్రాలకు ఎక్కువ నిధులు తేవాలని కోరుకుంటున్నాం. తెలంగాణకు మేలు జరగడంలో ఆయన పాత్ర ఉపయోగపడితే స్వాగతిస్తాం. మేం ఆంధ్రాలో భారాసను పెట్టినప్పుడు తెలంగాణలో తెదేపాను బలోపేతం చేస్తామని ఆయన చెప్పడంలో తప్పులేదు" అని కేటీఆర్ వివరించారు.

**కూటముల్లో లేనివారు ఓడిపోయారు**

లోక్‌సభ ఎన్నికలు మోదీ, యాంటీ మోదీ విధానంలో జరిగాయి. ఆయనకు మద్దతు పలికేవారు ఎన్డీయేలో, వ్యతిరేకించేవారు ఇండియా కూటమిలో చేరిపోయారు. ఈ రెండు కూటముల్లో లేనివారు ఓడిపోయారు. కేరళలో సీపీఎం ఇండియా కూటమిలో లేకపోవడం వల్ల ఒక్క సీటుకే పరిమితమైంది. తమిళనాడులో ఆ కూటమిలో చేరడంవల్ల 2 సీట్లు గెలుచుకొంది. ఏ కూటమిలో లేని కారణంగా ఏపీలో వైకాపా, తెలంగాణలో భారాస, ఒడిశాలో బిజద, ఉత్తర్‌ప్రదేశ్‌లో బీఎస్పీ, పంజాబ్‌లో అకాలీదళ్ దెబ్బతిన్నాయి.

# డీజీపీగా జితేందర్!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్ నియామకం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. బుధవారం ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెలియవచ్చింది. వాస్తవానికి మంగళవారమే ఉత్తర్వులు వెలువడాల్సి ఉన్నా.. సీఎం మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన కారణంగా వాయిదా పడినట్లు తెలిసింది. ఈ ఉత్తర్వులు వెలువడితే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం నియమించిన తొలి డీజీపీ జితేందర్ కానున్నారు. ప్రస్తుతం ఆయన డీజీపీ హోదాలోనే హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నారు. అలాగే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

**నిర్మల్ ఏఎస్పీ నుంచి డీజీపీ దాకా..**

పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పనిచేసిన అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు. అప్పట్లో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా ఉన్నారు. తర్వాత దిల్లీ సీబీఐలో.., 2004-06 వరకు గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. అనంతరం డీఐజీగా పదోన్నతి పొంది విశాఖపట్నం రేంజ్‌లో బాధ్యతలు నిర్వర్తించారు. అప్పాలో కొంతకాలం పనిచేసి తెలంగాణ ఉద్యమం సమయంలో వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ సీఐడీ, ఎంక్వయిరీ కమిషన్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం హైదరాబాద్ కమిషనరేట్‌లో ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా పనిచేశారు. తర్వాత తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీగా, జైళ్లశాఖ డీజీగా పనిచేశారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆయన 2025 సెప్టెంబరులో పదవీవిరమణ చేయనున్నారు. ఇప్పుడు డీజీపీగా నియమితులైతే 14 నెలలపాటు కొనసాగే అవకాశముంది. ప్రస్తుత డీజీపీ రవిగుప్తాను శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు ఎన్నికల కమిషన్ నియమించింది. అప్పట్లో డీజీపీగా ఉన్న అంజనీకుమార్‌ను క్రమశిక్షణ చర్య కింద సస్పెండ్ చేసిన తర్వాత రవిగుప్తాను ఎంపిక చేసింది. అప్పటినుంచి ఆయనే డీజీపీగా ఉన్నారు. తాజాగా జితేందర్ వైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

**రాజధానిలో ఒక కమిషనర్‌కు స్థానచలనం!**

కొత్త డీజీపీ నియామకంతో పాటు మరికొందరు ఐపీఎస్ అధికారులకు స్థానచలనం ఉండవచ్చని తెలుస్తోంది. రాజధాని కమిషనరేట్లకు సంబంధించి ఒక కమిషనర్‌ను మార్చే అవకాశముంది. గతంలో అదే కమిషనరేట్ యూనిట్ అధికారిగా పనిచేసిన ఐపీఎస్‌ను అక్కడ తిరిగి నియమించనున్నట్లు సమాచారం. అక్కడి నుంచి మారనున్న ఐపీఎస్‌కు మల్టీజోన్ బాధ్యతలు అప్పగించే అవకాశముంది. అలాగే మరో మల్టీజోన్‌కు హైదరాబాద్‌లోనే పనిచేస్తున్న ఓ ఐజీని నియమించి.. ఇటీవల మారిన మరో ఐపీఎస్‌ను అక్కడ భర్తీ చేసే అవకాశం కనిపిస్తోంది.కమిషనరేట్ యూనిట్ అధికారిగా పనిచేసిన ఐపీఎస్‌ను అక్కడ తిరిగి నియమించనున్నట్లు సమాచారం. అక్కడి నుంచి మారనున్న ఐపీఎస్‌కు మల్టీజోన్ బాధ్యతలు అప్పగించే అవకాశముంది. అలాగే మరో మల్టీజోన్‌కు హైదరాబాద్‌లోనే పనిచేస్తున్న ఓ ఐజీని నియమించి.. ఇటీవల మారిన మరో ఐపీఎస్‌ను అక్కడ భర్తీ చేసే అవకాశం కనిపిస్తోంది.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూలై 10,2024
హైదరాబాద్

## డబల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పనపనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 32 కోట్లు మంజూరు చేయగా డబల్ బెడ్ రూం ఇండ్ల పనులను,డ్రైనేజీ లు,ట్రాన్స్ ఫార్మర్ లు,సెప్టిక్ ట్యాంక్,వివిధ అభివృద్ధి పనులను అధికారులు,ప్రజా ప్రతినిదులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఈఈ లు రహమాన్,శేఖర్ రెడ్డి,డి ఈ లు రాజేశ్వర్, మిలింద్,జలంధర్, ఏ ఈ లు,కౌన్సిలర్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ మరియు ముక్య నాయకుల సమక్షంలో జిల్లా కేంద్రం లో ఘనంగా జన్మదిన వేడుకలు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
మంగళవారం ఆసిఫాబాద్ నియోజక వర్గం లో తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇదే తరుణంలో ఆసిఫాబాద్ జిల్లా అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సీతక్క జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శ్యామ్ నాయక్ మాట్లాడుతు పేద గిరిజన కుటుంబంలో పుట్టి యెటువంటి వారసత్వ రాజకీయ కుటుంబం కాకపోయినప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారమే తన దినచర్య గా రాజకీయాల్లో మరియు కాంగ్రెస్ పార్టీ లో కీలక పాత్ర పోషించిన మంత్రి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో నిండు నూరేళ్ళు జివించి ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు నిజాం బీసీ సంఘం నాయకులు జక్కన్న బాలేశ్ మంగా అరీఫ్ హరిరామ్ రాపర్తి మురళి మోహన్ బాలు వెంకటేష్ స్థానిక నాయకులు పలు విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నందనవనం కాలనీ సమస్యలు పరిష్కరించాలి



అక్షరవిజేత,ఎల్ బి నగర్ :
నందనవనం కాలనీ సమస్యలు పరిష్కరించాలనీ మంగళవారం ఎల్బీనగర్ శాసనసభ్యుడు శ్రీదేవి రెడ్డి సుధీర్ రెడ్డిని నందనవనం కాలనీ సమస్యలపై పరిష్కారం చూపాలని, కాలనీలో గంజాయి మరియు డ్రగ్స్ మరియు డ్రైనేజీ సమస్య నీటి సమస్య మరియు 33 కెవి కరెంటు లైన్ సమస్య మరియు దోమల మందు కొట్టడం శానిటేషన్ నందనవనంలో గవర్నమెంట్ హాస్పిటల్ పోలీస్ డిపార్ట్మెంట్ పెట్రోలింగ్ సమస్యలపై ఎమ్మెల్యే తోటి గవర్నమెంట్ హాస్పిటల్ పోలీస్ డిపార్ట్మెంట్ పెట్రోలింగ్ సమస్యలపై ఎమ్మెల్యే తోటి చర్చించడం జరిగినది కాలనీలో గంజాయి మరియు డ్రగ్స్ మరియు డ్రైనేజీ సమస్య నీటి సమస్య మరియు 33 కెవి కరెంటు లైన్ సమస్య మరియు దోమల మందు కొట్టడం శానిటేషన్ నందనవనంలో గవర్నమెంట్ హాస్పిటల్ పోలీస్ డిపార్ట్మెంట్ పెట్రోలింగ్ సమస్యలపై ఎమ్మెల్యే తోటి చర్చించడం జరిగినది ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పైన తెలిపిన సమస్యలపై తదితర ఆఫీసర్లతో ఫోన్లో మాట్లాడి తక్షణమే చర్య తీసుకోగలరు అని మా ముందే చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో నందనవనం కాలనీ సంక్షేమ సంఘం నాయకులు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# రేవంతన్న జర ఇటు దేఖోజి..!

**-పారిశుద్ధ కార్మిలతో వెట్టి చాకిరి ఆరు నెలలు గడుస్తున్నా అందని వేతనాలు**

**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే వెట్టి చాకిరిని ప్రోత్సహిస్తున్నాయా..?**

**-పరిసరాలు శుభ్రపరిచే వారికి వేతనాలు ఇవ్వటంలో ఎందుకు అలసత్వం..?**

**-ఒక యజమాని దగ్గర ఒక కూలి పనిచేస్తే ఆ రోజే కూలి డబ్బులు చేస్తాడు**

**-నెల రోజులు పనిచేసిన పారిశుద్ధ కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో ఇబ్బంది ఏమిటి**






అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
మేము పారిశుద్ధ కార్మికులం మేము లేనిదే గ్రామాలు పరిశుభ్రంగా ఉండవు కాని మాకు సమయానికి వేతనాలు రావు. భూతు పురాణాలు, తిట్లు, చీదరింపులు, అవమానాలు, అసమానతలు మమ్ములను వెంటాడుతాయి. కాని ప్రభుత్వానికి ఇవేమీ పట్టవు సమయానికి వేతనాలు ఇవ్వరు కాని గ్రామాలు మాత్రం దగదగా మెరవాలే. ఇది నర్సాపూర్ నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలల్లో పనిచేసే పారిశుద్ధ కార్మికుల పరిస్థితి. ప్రభుత్వం దగ్గరుండి పారిశుద్ధ కార్మికులతొ వెట్టి చాకిరి చేయిస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు. గత ఆరు నెలలు గడుస్తున్నా తమకు వేతనాలు ఇవ్వడం లేదని వారు వా పొయ్యరు. ఒక యజమాని దగ్గర ఒక వ్యక్తి ఉదయం నుండి సాయంత్రం వరకు పని చేస్తే వారికి ఆ రోజు కూలీ సొమ్ము ను బట్వాడా చేసి పంపిస్తారు. రైతుల దగ్గర కూలి పనిచేస్తే సాయంత్రం ఇంటికీ వెళ్ళేటప్పుడు కూలి డబ్బులతో పాటు బత్త కూడా ఇస్తారు. కూలి డబ్బులతో వారు చాలా సంతోషంగా ఇంటికి వెళ్లి హాయిగా స్వేద తీరుతారు. రాజకీయ నాయకులు పదవులను అనుభవించి రాజభోగాలు పొందుతున్నారు. గ్రామ సర్పంచ్ దగ్గరనుండి ఢిల్లీలో ప్రధాన మంత్రి వరకు అందరికి వేతనాలు అనుకూలంగా మార్చుకొని పొందుతున్నారు. కాని నర్సాపూర్ నియోజకవర్గంలో పారిశుద్ధ కార్మికుల జీవితాలు మాత్రం అత్యంత దుర్భరంగా ఉన్నాయి. రాజకీయ నాయకులకు రాజ భోగాలు పారిశుద్ధ కార్మికులకు పస్తులు చివాట్లు తప్పడం లేదు. పంచాయతీ కార్యదర్శి నుండి గ్రామంలో ఉన్న చోట మోట లీడర్లు పారిశుద్ధ కార్మికులపై పెత్తనం చేలాయిస్తూ వారిపై జులుమ్ ప్రదర్శిస్తారు. ఎప్పుడు వస్తాయి జీతాలు అంటూ ఎదురు చూడటం తప్ప గత్యంతరం లేదు. కొన్ని గ్రామ పంచాయతీ లు మాత్రం మిగులు రెవెన్యూ ఉంటె చెక్కులు ఇచ్చి కొద్దొ గొప్పో ఆదుకుంటున్నారు. మరి మిగులు రెవెన్యూ లేని అనేక గ్రామపంచాయితిల పరిస్థితి ఏమిటీ. అంటె పూర్వకాలం వెట్టి చాకిరి చేయించి ఇంత బుక్కెడు బువ్వ పెడితే పెట్టె వాళ్లు లేకుంటే వదిలేసే వాళ్ళు. మరి తరాలు మారినా ప్రభుత్వాలు మారినా పేదల బ్రతుకులు ఎందుకు మారడం లేదు. మనం అందరం ప్రకృతిని ఇంత అందంగా అనుభవిస్తున్నామంటే దానిలో పారిశుద్ధ కార్మికుల పాత్ర ఎంత ఉందో తెలియడం లేదా. గత 30 సంవత్సరాల వెనకకు వెలితే అనేక గ్రామాల్లో వెట్టి చాకిరి కనిపించేది. భూస్వాములు తమ భూములల్లో పేదలతొ వ్యవసాయం చేయించుకొని పంటలు పండిన తర్వాత దర్జాగా పంటను అనుభవించేవారు. పనిచేసినందుకు ఆ పొలంలో వరి పరిగే ఎరుకునేందుకు అనుమతినిచ్చేవారు. మరికొందరు పండిన వరిదాన్యం కల్లంలో చివరగా మిగిలిన వరి ధాన్యం కల్లాలను బిక్షం వేస్తున్నాట్టు వేసే వారు. మట్టిలో కలిసిన వరిధాన్యాన్ని వెట్టి చాకిరి చేసిన వారు ఒక్కొక్క వరి గింజను ఏరుకొని పొట్ట పోసుకునే వారు. అంతటితో ఆగకుండా భూస్వాముల ఇండ్లలో పనిచేయించుకునే వారు. పశువుల మలమూత్రాలను ఎత్తి చల్లి పశువుల కొట్టాలను శుభ్రం చేస్తే చివరకు యజమాని వారికి దోమలు, ఈగలు పడ్డ రాత్రి మిగిలిన ఆహార పదార్థాలు ఇచ్చే వారు. అలాంటి ఆహార పదార్థాలు తిని పేదలు పొట్టపోసుకునే వారు. కానీ ఈ నాగరిక సమాజంలో చాలా మార్పులు వచ్చాయి. కాని ఈ ఎట్టి చాకిరి ఆనవాళ్లు మాత్రం ఎన్ని ప్రభుత్వాలు మారిన అలానే కనబడుతున్నాయి. దేశం అభివృద్ధి చెందిందని సంతోసిస్తున్నా ఇంకా అసమానతలు అలానే కన బడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికి వేతనాలు ఇచ్చి మరీ పారిశుద్ధ కార్మికులకు ఎందుకు ఇవ్వడం లేదు. అంటె ప్రభుత్వాలే దగ్గరుండి వెట్టి చాకిరిని ప్రోత్సహిస్తున్నాయా అనే అనుమానం కలుగుతున్నది. రాత్రనక పగలనక వెట్టి చాకిరి చేస్తున్న పారిశుద్ధ కార్మికులను ఎవరు ఆదుకుంటారు. తమకు కూడా ఒకటో తారీఖున వేతనం వస్తదని చెప్పుకునే రోజులు వస్తాయా అని చాలా మంది ఎదిరి చూస్తున్నారు. ఇప్పటి కైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిచుకొని ప్రతి నెల వేతనం వచ్చేలా చూడాలని పారిశుద్ధ కార్మికులు ఎదురు చూస్తున్నారు.

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి తుమ్మల-స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ





అక్షర విజేత ఖమ్మం :-
ఖమ్మం :- మంగళవారం ములకలపల్లి మండలంపూసుగూడెం గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లను పరిశీలించి స్థానిక ఇరిగేషన్ ఆఫీసులో జిల్లా ఇరిగేషన్ మరియు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరంమీడియా సమావేశం ఏర్పాటు చేసినమంత్రి తుమ్మల.వి దేశీ టెక్నాలజీతో నిర్మించిన పంప్ హౌస్ ల మోటార్ల చెకింగ్ కోసం చైనా నుంచి నిపుణులు రావలసి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వము వారిని త్వరలోనే రప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.వారు వచ్చిన తర్వాత పనులు ప్రారంభించి ఏన్కూర్ లింకు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు అతి త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించి ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నీటిని అందించి రైతుల కళ్ళలో ఆనందం చూడాలని వ్యవసాయ రంగ అభివృద్ధికి నాంది పలకాలని తెలంగాణ రాష్ట్ర, వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, హ్యాండ్లూమ్ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మీడియా సభాముఖంగా తెలియజేశారు...ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, జిల్లాస్థాయి కాంగ్రెస్ నాయకులుస్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పోలీస్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత్ల పండుగ మహొత్సవం.

అక్షర విజేత తల్లాడ:
తల్లాడ మండల పరిధిలోని మాల్సూర్ తండా గ్రామంలో మంగళవారం బంజారా సోదరులు సోదరీమణులు సిత్ల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పండుగకు పలువురు పాల్గొని వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. అనంతరం దశరథ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా సోదరులు ఒకేరోజు ఈ పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ పండుగ



అన్ని పండుగలు అదేవిధంగా అందరూ కలిసి జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు గ్రామ సభ్యులు పాల్గొన్నారు

## బిచ్కుందలో ఘనంగా బోనాల పండుగ



అక్షర విజేత జుక్కల్ నియోజవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో గ్రామ ప్రజలు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.మహిళలు బోనాలు తీసుకెళ్లి పెద్ద పోచమ్మ అమ్మవారికి సమర్పించారు.వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని గ్రామస్తులు మొక్కులు తీర్చుకున్నారు. పోచమ్మ ఆలయం భక్తుల సందడితో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో పెద్దకాపు అవార్ సాయిలు,ఎంపీటీసీ అవార్ సురేష్,అవార్ సాయిలు,అవార్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడే....
## అద్వాన పరిస్థితిలో బిచ్కుంద ప్రధాన రోడ్డు....



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి కమ్మరి గుడి వరకు గల ప్రధానమైన బీటీ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. చిన్నపాటి వర్షానికి గుంతలలో నీళ్లు నిండి పోతున్నాయి. వర్షం నీరు నిండడంతో ఎక్కడ గుంత ఉందో తెలియక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుపై ప్రయాణించాలంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయపడుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీ అయిన బిచ్కుంద రోడ్డు పరిస్థితి ఇలా ఉండడంతో గ్రామస్తులు విమర్శలు కురిపిస్తున్నారు.నాలుగు వరుసల విస్తరణ రోడ్డు పనులు ఆరంభించి అలాగే మధ్యలో వదిలేయడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాల నుండి మురుగనీరు వచ్చి రోడ్డుపైనే చేరుతుంది. దీనికి తోడు భారీ మొత్తంలో వాహనాలు వస్తే దుమ్ము ధూళి అధిక మొత్తంలో వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి నూతన రోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొడవటూర్ గ్రామం లో వన మహొత్సవం



అక్షరవిజేత ,బచ్చన్నపేట :
బచ్చన్నపేట మండలం కొడవటూర్ గ్రామంలోని పాఠశాలలో జరిగిన వన మహొత్సవ కార్యక్రమంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఐఏఎస్ మొక్క ను నాటారు. కొడవటూర్ గ్రామంలోని పాఠశాలలో జరిగిన వన మహొత్సవ కార్యక్రమంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ ఐఏఎస్ మొక్క ను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో,టీ ఏ,పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలను పరిశీలించారు,పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు వుండేలా చూసుకోవాలి అని ముఖ్యంగా నీటి సమస్య లేకుండా చూసుకోవాలి అని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.



## మైనార్టీ శాఖ టెండర్ల దాఖలులో గోల్ మాల్
## -టిప్రీస్ టెండర్లలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 సంవత్సరానికి గాను సరుకుల సరఫరాల టెండర్ల దాఖలుల్లో గోల్ మాల్ జరిగిందని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు కు నిజామాబాద్ నగరానికి చెందిన నాజ్ చికెట్ సెంటర్ సయ్యాద్ ముర్తూజా ఫిర్యాదు చేశారు. తాను చికెన్ సరఫరా టెండర్ల ఫారాలను దాఖలు చేశానని కానీ, కొందరు సమయం దాటిపోయిందని అడ్డుకున్నారని వాపోయారు. 9 టెండర్ ఫారాలను కొనుగోలు చేసి దాఖలు చేసే సమయంలో, మైనార్టీ శాఖలోని కొందరు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై టెండర్ల దాఖలు సమయానికి ముందే కార్యాలయంకు వెళ్లిన సమయం దాటిందని టెండర్లు స్వీకరించలేదని తెలిపారు. నిర్ణీత సమయానికి ముందే జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో ఉన్న వారిని టెండర్లలో పాల్గొనే అవకాశం ఇవ్వాలని నిబంధనలు ఉండగా, అందుకు విరుద్ధంగా 5 గంటలకు టెండర్లు దాఖలు సమయం ముగిసిందని, టెండర్లలో పాల్గొనకుండా అడ్డుకున్నారని తెలిపారు. టెండర్ల ఓపెన్ సమయంలోనూ ఈ విషయాన్ని అధికారుల చెంతకు తీసుకెళ్లిన న్యాయం జరుగలేదని, టెండర్ల దాఖలలో గోల్ మాల్ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో నిజామాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టిప్రీస్ పాఠశాలల్లో మోసాలపై విచారణ జరిపించాలని అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్‌ను కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ మేయర్ ఎంఏ ఫహీమ్ డిమాండ్ చేశారు.

## ఖమ్మం కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్ పై నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోండి - సిపిఎం నేత వై విక్రమ్



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం :- ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డుకు నూతన బస్టాండ్ రావడంతో బైపాస్ రహదారిపై కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా, భవిష్యత్తులో ట్రాఫిక్ కు కూడా తీవ్ర ఆటంకాలు కల్గే విధంగా కడుతున్న నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ కు ఈమేరకు వినితిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బస్టాండ్ రాకతో బైపాస్ రోడ్డు కు ఇరువైపులా బహుళ అంతస్థుల నిర్మాణాలు వేగంగా కడుతున్నారు అని, కానీ ఎక్కడా కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా డైరెక్టు గా బైపాస్ రోడ్డు మీదకు వచ్చి నిర్మాణాలు కడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ నిభందనలు ప్రకారం నిర్మాణాలు చేయకుండా కనీసం సెట్ బ్యాక్ లేకుండా, భద్రతా పరంగా చర్యలు తీసుకోకుండా భవనాలు కడుతున్నారు అని విమర్శించారు. కొద్దిమంది కార్పొరేషన్ అధికారులు చూసీ చూడనట్లు వదిలేసి వెళ్లిపోతున్నారు అని ఆరోపించారు. ఇలాగే నిర్మాణాలు కొనసాగిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు అని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని బిల్డింగ్ లను కార్పొరేషన్ అధికారులు చెక్ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. నిభందనలు ప్రకారం లేని బిల్డింగ్ లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నాయకులు జె వెంకన్న బాబు, సి హెచ్ భద్రం, నాగేశ్వరరావు, కృష్ణ, గుమ్మడి బిక్షం, షేక్ షఫీ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన ఎంపీడీవో పావని, అప్పంపల్లి ప్రత్యేక అధికారి శ్రీశైలం...





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్ : నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ని అప్పంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం కెనాల్ బాండ్ ప్లాంటేషన్లో మొక్కలు నాటడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మరికల్ మండల ఎంపీడీవో పావని, అప్పంపల్లి గ్రామ ప్రత్యేక అధికారి డి.శ్రీశైలం పంచాయతీ కార్యదర్శి జ్యోతి,మరియు ఎంపీ డబ్ల్యూ వర్కర్స్ పాల్గొనడం జరిగినది.గ్రామపంచాయతీలో గల జిపి రోడ్లు సీసీ రోడ్ల చుట్టూ ప్రక్కల ఈ వర్షాకాలంలో మొక్కలు నాటడం జరుగుతుందని గ్రామ పంచాయ తీ ప్రత్యేక అధికారి డి.శ్రీశైలం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డబ్ల్యూ వర్కర్స్ ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.

## వాంకిడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీతక్క జన్మదిన వేడుకలు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
కొమరం భీం జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి అనసూయ సీతక్క జన్మదిన వేడుకలను ఘనంగా కేక్ కట్ చేసి జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వాంకిడి కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు అనిల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## అంగన్వాడి స్కూల్ కి బ్లూటూత్ స్పీకర్ డొనేట్ చేసిన మంకాల సరితా సతీష్



అక్షర విజేత, కొమురవెల్లి:
కొమురవెల్లిలో ప్రభుత్వ అంగన్వాడి రెండు పాఠశాలలో మంగళవారం రోజున పిల్లలు రైమ్స్ వినడానికి పాటలు పాడడానికి ఎంటర్టైన్మెంట్స్ కొరకు చిన్న బ్లూటూత్ స్పీకర్స్ అందించిన మంకాల సరిత సతీష్ దంపతులు తమ వంతు సహకారాన్ని అందించిన మీకు పాఠశాల తరఫున విద్యార్థుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞత ధన్యవాదాలు.

## దళిత ఎస్సై ఆత్మహత్యకు కారకులైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్



అక్షర విజేత, కొమురవెల్లి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరామ్ శ్రీనివాస్ హత్యకు కారకులైన సిఐ జితేందర్ రెడ్డి తో పాటు కొంత మంది కానిస్టేబుల్స్ ను తక్షణమే డిస్మిస్ చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ డిమాండ్ చేశారు. దళిత ఎస్సై ఆత్మహత్యకు కారకులైన సిఐ కానిస్టేబుల్ లను తక్షణమే డిస్మిస్ చేయాలని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పోలీస్ శాఖ లోనే కుల వివక్షత పై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని చట్టాలు అమలు చేసే పోలీస్ శాఖలో కుల వివక్షత వేధింపులు ఉండడం వలన ఎస్ఐ శ్రీరామ్ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపటిష్టం చేసి పకడ్బందీగా అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని చట్టాలు అమలు చేసే పోలీస్ శాఖలో కుల వివక్షత వేధింపులు ఉండడం వలన ఎస్ఐ శ్రీరామ్ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపటిష్టం చేసి పకడ్బందీగా అమలు చేసి ఇలాంటి ఘటనలు పునరుత్వం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కర్రోళ్ల ఎల్లయ్య తాడూరు మల్లేశం కాసర్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత
బుధవారం జూలై 10,2024
హైదరాబాద్

## రైతు సమస్యలపై తహసిల్దారుకు వినతిపత్రం.



అక్షర విజేత తల్లాడ: భారత జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయంలో రైతంగ సమస్యలపై వినతి పత్రం అందించాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపులో భాగంగా తల్లాడ బిజెపి పార్టీ అధ్యక్షులు ఆపతి వెంకట్రావు ఆధ్వర్యంలో జిల్లా నాయకులు చల్లా నాగులు, కోఆపరేటివ్ సెల్ కన్వీనర్ తేజవతు బాలాజీ నాయక్ తో కలిసి తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్న ఇంతవరకు రైతులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రుణమాఫీ, రైతు భరోసా,కౌలు రైతులకు సహాయం వంటి హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చకుండా కాలాయపైన చేస్తున్నారని తక్షణమే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షంలో ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. చీడపీడలతో ప్రకృతి విపత్తులతో నష్టపోయినటువంటి వ్యవసాయదారులకు కూడా అంతల బీమా పథకాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడా నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు గోలమందుల నరేష్, నాయకులు సంగీతం సాయిచంద్, చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, ఎల్లంకి సుధాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసిన చిర్ర రాజు గౌడ్



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ఇటీవలే నూతనంగా కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులుగా నియమితులైన చిర్ర రాజు గౌడ్ మంగళవారం సీపీ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చిర్ర రాజు గౌడ్ కు సీపీ అంబర్ కిషోర్ ఝూ శుభాకాంక్షలు తెలిపారు

## భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాలి. ఎమ్మెల్యే మట్టా రాగమయి.



అక్షర విజేత తల్లాడ: తల్లాడ మేజర్ పంచాయతీలో నిర్వహించిన 75వ వన మహోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లాడ ప్రధాన కూడలిలో వన మహోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థిని విద్యార్థులతో మండల అధికారులు అన్ని శాఖలకు సంబంధించిన ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించి పిల్లలతో కలిసి చెట్లను నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించడం మనందరి బాధ్యత అని గ్రామాలలో పట్టణాలలో ప్రజలందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మొక్కలు నాటడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధికారులకు, అన్ని శాఖల ఉద్యోగులకు, నాయకులకు విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాండూర్ పట్టణం ఆర్టీసీ బస్టాండ్ రెచ్చిపోతున్న దొంగలు రూ ,30 వేల సెల్ఫోన్ చోరీ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు



అక్షర విజేత, తాండూరు తాండూర్ ఆర్టీసీ డిపో బస్టాండ్ లో జేబు దొంగలు ఆర్టీసీ బస్సులో ప్రయాణకుల రద్దీ ఆసరాగా తీసుకొని రెచ్చిపోతున్న దొంగలు. సోమవారం తాండూరు మండలం అంతారం గ్రామం చెందిన ఎస్ వెంకట్రాంరెడ్డి రాజు పటేల్ అనే వ్యక్తి వికారాబాద్ వెళ్ళేందుకు బస్టాండ్ కు వచ్చాడు అంతలో హైదరాబాద్ వెళ్లే బస్సు రావడంతో జనాలు ఎందుకెక్కబడ్డారు, ఆ సమయంలో సమయంలో రాజు పటేల్ కూడా బస్సులో వ్యక్తుండగా ఆయన జేబులో ఉన్న సెల్ ఫోన్ ను చోరీ చేశారు. బస్సులో కెక్కి ఫోన్ చూసుకుని సెల్ఫోన్ చోరీ అయినట్లు వెంటనే బస్సు దిగి పరిశీలించగా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. వెంటనే తాండూర్ పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. దొంగల హల్చల్ ప్రతిరోజు చోరీలకు పాల్పడుతూ ఆర్టీసీ ప్రయాణికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారు సీసీ కెమెరాలు సక్రమంగా లేకపోవడంతో పాటు అక్కడ చోరీచేసే దొంగలు పెద్ద ఎత్తున మాటువేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీ డిఎం స్పందించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు చోరీలు గురకాకుండా సిబ్బందిని నియమించాలని ప్రయాణికులు కోరుతున్నారు

## చెంగోల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల వీడ్కోలు

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి గౌడి మంజుల వెంకటేశం





అక్షర విజేత, తాండూరు తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయలకు వీడ్కోలు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీటీసీ గౌడి మంజుల, వెంకటేశం , మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేశం,మాజీ ఎంపీటీసీ రత్నమాల, వారు మాట్లాడుతూపాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సనాయక్ పాల్గొని గత 12 సంవత్సరములు గా పాఠశాలకు సేవలందించి విద్యార్థుల జీవితంలో చెరగని ముద్రలు వేశారని మాజీ జడ్పీటీసీ గౌడి మంజుల అన్నారు. అదేవిదంగా పాఠశాల ఉపాద్యాయులు మాజీ జడ్పీటీసీ గౌడి మంజుల పదవీకాలం ముగిసినందున గౌడి మంజుల వెంకటేశం మాజీ ఎంపీటీసీ రత్నమాలకు మరియు ఉపాధ్యాయులకు. శాలువా పువ్వుల మాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు తమ ప్రసంగంలో ఉపాద్యాయులను కొనియాడారు పాఠశాల ను వీడుతున్న ఉపాధ్యాయును చూసి విద్యార్థులు కన్నీటి పర్యాంతమయ్యారు పాఠశాలను వీడిన ఉపాధ్యాయులు. శ్రీమతి సావిత్రి, రాధ శిరీష వెంకటయ్య సమ్మప్ప పాఠశాల ఉపాద్యాయులు మాజీ జడ్పీటీసీ గౌడి మంజుల పదవీకాలం ముగిసినందున గౌడి మంజుల వెంకటేశం మాజీ ఎంపీటీసీ రత్నమాలకు మరియు ఉపాధ్యాయులకు. శాలువా పువ్వుల మాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు తమ ప్రసంగంలో ఉపాద్యాయులను కొనియాడారు పాఠశాల ను వీడుతున్న ఉపాధ్యాయును చూసి విద్యార్థులు కన్నీటి పర్యాంతమయ్యారు పాఠశాలను వీడిన ఉపాధ్యాయులు. శ్రీమతి సావిత్రి, రాధ శిరీష వెంకటయ్య సమ్మప్ప శ్రీధర్ లు బదిలీపై వివిద పాఠశాలలకు వెళ్ళడం జరిగింది

## పోలీస్ సిబ్బంది ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిచేయాలి జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి






అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి పోలీస్ సిబ్బంది ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిచేయాలని జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి మంగళవారం ఎస్పీ కే. నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏ ఆర్ పోలీస్ అధికారులతో పరిచయ కార్యక్రమం లో పాల్గొన్నారు .ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ ముందుగా ఏ ఆర్ అధికారులు, సిబ్బందితో మాట్లాడించి వారికీ ఉన్న వృత్తి పరమైన ఇబ్బందులు, కావాల్సిన మౌళిక సదుపాయల గురించి మొదలగు విషయాల గురించి అడిగి తెల్సుకోవడం జరిగింది.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంతమైన వాతావరణం లో క్రమశిక్షణతో, ఓపికతో విధులు నిర్వర్తించాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, అత్యవసరమైనా సమయం లో ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలని, ప్రతి ఒక్కరు తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ కు జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని కోరారు. సమయపాలన, క్రమశిక్షణను ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ద పెట్టాలని, ఎలాంటి చెడు అలవాట్లకు లోనుకాకుండా ఆరోగ్యంగా ఉండాలని, పోలీస్ అధికారులు, సిబ్బంది తెలియజేసిన శాఖపరమైన పనులపైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది అని, సిబ్బంది సులువుగా పిర్యాదు చేసుకోవడానికి వీలుగా గ్రేవియన్స్ బాక్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపినారు.అనంతరం ఎస్పీ ఏ ఆర్ హెడ్ క్వాటర్స్ లో ఉన్న బెల్ అఫ్ అర్మ్స్, స్టోర్ రూమ్, ఏ ఆర్ డి ఎస్పి ఆఫీస్, ఆర్ ఐ ఆఫీస్, డ్యూటీ ఆఫీసర్ రూమ్ లను పరిశీలించారు.ఇట్టి కార్యక్రమం లో డీటీసీ అదనపు ఎస్పీ పి.వి మురళీధర్, ఆర్ ఐ లు అంజాత్ పాషా , డేవిడ్ విజయ్ కుమార్ , ఆర్.ఎస్.ఐలు, ఏ ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రాజును ఆత్మీయంగా పరామర్శిస్తున్న వేముల మహేందర్ గౌడ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ఆంధ్రప్రభ భూపాలపల్లి రూరల్ రిపోర్టర్ వ్యాంసాని రాజు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ..వరంగల్ లోని సంరక్షణ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా..మంగళవారం టీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్స్ యూనియన్ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్ ఆత్మీయంగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జర్నలిస్టు సంఘం నాయకుడు వేముల కిరణ్ గౌడ్, జై గౌడ్ ఉద్యమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి రఘుపతి గౌడ్, మండల అధ్యక్షుడు బొల్లెపల్లి తిరుపతి గౌడ్ బండి రఘుపతి గౌడ్, మండల అధ్యక్షుడు బొల్లెపల్లి తిరుపతి గౌడ్ తదితరులున్నారు.




# పూరి జగన్నాథ రథయాత్రకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండలో ఈనెల 10న నిర్వహించే పూరీ జగన్నాథ రథయాత్ర విజయవంతం చేయాలని నిర్వాహకులు ఎమ్మెల్యే బాలు నాయక్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆహ్వానం అందజేశారు. పూరి జగన్నాథ రథయాత్ర దేవరకొండలో అయ్యప్ప స్వామి గుడి నుండి ప్రధాన రహదారిపై కొండల్ రావు బంగ్లా వరకు రథయాత్ర నిర్వహిస్తున్నట్లు.. అనంతరం మహా హారతి కార్యక్రమం భక్తులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# గద్వాల ఎమ్మెల్యే ని సన్మానించిన నాయకులు, కార్యకర్తలు

అక్షర విజేత గద్వాల బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, సీతారాం రెడ్డి విక్రమ్ సింహారెడ్డి , వంట భాస్కర్ , ఎస్ వి ఆర్ రాజు, తిరుమల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల కు చేరుకున్న ఎంపీ డికె. అరుణమ్మ ర్యాలీలో పాల్గొన్నారు




అక్షర విజేత గద్వాల బ్యూరో:
మహబూబ్ నగర్ ఎంపీ గా గెలుపొంది తొలిసారి సొంత గడ్డ పై గద్వాల లో అడుగు పెట్టిన డికె. అరుణ..2,000,వేల భారీ బైకు లతో జమ్ములమ్మ అమ్మవారి ని దర్శించుకుని ర్యాలీ గా బయలు దేరిన డికె.అరుణమ్మ .ముందుగా ఎంపీ డికె. అరుణమ్మ ని ఘన స్వాగతం పలికిన బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు .. పటాకుల మోతలు, డీజే పాటలతో హెూరెత్తిన గద్వాల పుర పరిసరాలు...

# బాసు హనుమంతు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంజనేయులు గౌడ్



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు మాజీ జడ్పీటీసీ,జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు శ్యామల,హనుమంతు నాయుడు ని తెలంగాణ ఉద్యమ నాయకులు,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా. ఆంజనేయులు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి,నియోజకవర్గ తాజా రాజకీయాలపై చర్చిస్తున్నారు.కార్యక్రమంలో పార్టీ ముఖ్య సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మరియు తదితరులు పాల్గొన్నారు....

# అడ్వకేట్ అయ్యప్ప (గురు స్వామి) కి ఘన సన్మానం.... కురువ యాదవ సంఘం నాయకులు ఆధ్వర్యంలో....





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్: పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించినటువంటి పోచమ్మ బోనాల పండగ సందర్భంగా పాత కురువగీరులో వెలిసినటువంటి పోచమ్మ ఆలయం దగ్గర కురువ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఎల్. అయ్యప్ప అడ్వకేట్ (గురు స్వామి) కి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమన్ పల్లి నర్సప్ప, ఉచ్చల శరణప్ప, జోగు మల్లేష్, ఉచ్చోల భీంరాజు, బోండాలమల్లేష్, కస్పె సతీష్, లంబడి రాములు, కేడిఆర్, మహాలింగ, కూసురు రవి, ఆర్ భీమ్ రాజ్, గద్దె గూడెం నర్సింలు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిరత్న రామకోటి రామరాజుకు ఘన సన్మానం

## 25సంవత్సరాల నిర్వీరామ సేవ అమోఘం

## ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్:
భక్తి రంగంలో 25సంవత్సరాల విశేష సేవలకు గాను జాతీయ స్థాయిలో భక్తిరత్న పురస్కారం అందుకున్న రామకోటి రామరాజును మంగళవారం నాడు ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గజ్వేల్ పట్టణ ముద్దుబిడ్డ, అపర రామ భక్తుడు రామకోటి రామరాజు గత 25సంవత్సరాల పాటు భక్తి మార్గంలో తనదైన ముద్ర వేస్తు మరో రామదాసుగా భద్రాచల దేవస్థానమే గుర్తించడం మన గజ్వేల్ వాసిగా ఆనందంగా ఉందన్నారు. తన సేవలు సమాజానికి మేలుకొలుపుగా, అలుపెరగని యోధుడిలా పని చేస్తాడని కొనియాడారు. మన తెలంగాణ ప్రాంతం నుండి భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం రావడం హర్షించదగ్గ విషయం. మరెన్నో అవార్డులు, రివార్డు భవిష్యత్తులో రామకోటి రామరాజును వరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కౌన్సిలర్స్ రహీం, మెట్టయ్య, శ్రీనివాస్, చందు, శ్రీధర్. నాయకులు నావాజ్ మీర, విజారత్ అలీ, స్వామి చారి, అహ్మద్, గోలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ ఆణిముత్యానికి ఘన సన్మానం

## చిర్ర రాజు గౌడ్ కు పుష్పగుచ్ఛం అందించి..శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
ఇటీవలే కాకతీయ యూనివర్సిటీ పాలకమండల సభ్యులుగా నియమితులైన చిర్ర రాజు గౌడ్ ను హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బిజెపి చిట్యాల మండల శాఖ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, కాపుల కనిపర్తి మాజీ సర్పంచ్ తోటకూరి లక్ష్మి–చక్రపాణి గౌడ్, జై గౌడ్ ఉద్యమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి రఘుపతి గౌడ్, జై గౌడ్ ఉద్యమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి తిరుపతి గౌడ్, జై గౌడ ఉద్యమ యువజన సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల కిరణ్ గౌడ్ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి చిర్ర రాజు గౌడ్ కు ఆత్మీయ సన్మానం చేసి..పుష్పగుచ్ఛం అందించి..శుభాకాంక్షలు తెలిపారు. మీరు మరెన్నో పదవులను అలంకరించి..ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కొల్లంపల్లి కి సినీ నటి మంచు లక్ష్మి...

## -ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ప్రారంభం...





అక్షర విజేత/మరికల్/ధన్వాడ:
నారాయణపేట మంగళవారం కొల్లంపల్లి గ్రామానికి ప్రముఖ సినీనటి మంచు లక్ష్మి రావడం జరిగింది. టిచ్ ఫర్ చేంజ్ వేణి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ రూమ్లను ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి మరియు ఫౌండేషన్ సభ్యులు రత్నం రెడ్డి గారితో కలిసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి చొరువతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్మార్ట్ టీవీల ద్వారా ఆంగ్ల బోధన డిజిటల్ క్లాస్ రూమ్ విద్యను టచ్ ఫర్ చేంజ్ వేణి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు అందించేందుకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలో ప్రాథమిక పాఠశాలలో ఎంపిక చేసుకొని ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థులకు బోధన అందించనున్నారు. నియోజకవర్గంలోని కాన్కుర్తి, గుడిమల్కంపల్లి, మొగల్ మడక, శసాన్పల్లి, కిష్టాపూర్, తీలేరు, మరికల్, కొల్లంపల్లి, శర్మపల్లి, పేట శివాజీ నగర్ ,లాల్మస్జిద్, కోటకొండ, ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలు ఎంపికైనట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో కొల్లంపల్లి కాంగ్రెస్ మరియు మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మంచు మనోజ్, మంచు విష్ణు, మంచు లక్ష్మి, కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ బోనాల పండుగ... తేదీల్లో మార్పు...



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
మరికల్: పేట జిల్లా మరికల్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ (బోనాల) పండుగ ఈనెల 16వ తేదీన నిర్వహించుటకు ముందుగా నిర్ణయించుకున్న,తర్వాత రోజు ఏకాదశి ఉండడంతో మార్పు అయింది, కావున ఈ నెల 23వ తేదీ మంగళవారం రోజు నిర్వహించుటకు మరికల్ గ్రామ పెద్దలు,అఖిలపక్ష నాయకులు, గ్రామ యువకులు, నిర్ణయించారు కావున మహిళలు, యువకులు,అందరూ ఈ విషయమై గమనిచావల్సిందిగ కోరనైనది.

# గద్వాల ఎమ్మెల్యే ని సన్మానించిన నాయకులు, కార్యకర్తలు



అక్షర విజేత గద్వాల బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, సీతారాం రెడ్డి విక్రమ్ సింహారెడ్డి , వంట భాస్కర్ , ఎస్ వి ఆర్ రాజు, తిరుమల్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
బుధవారం జూలై 10,2024
హైదరాబాదు

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## చెత్త సేకరణ కోసం కొత్త ఆటోలు కొనుగోలు




అక్షర విజేత సిద్దిపేట
మంగళవారం రోజు సిద్దిపేట పురపాలక సంఘం లో ఇంటింటికి చెత్త సేకరణలో భాగంగా ఇప్పుడు ఉన్న వాహనాలు సరిపోకపోవడంతో కొత్తగా 3 చెత్త సేకరణ ఆటోలను రుపాయలు 38.61 లక్షలకు కొనడం జరిగింది వాటిని చైర్పర్సన్ చేతుల మీదుగా ప్రారంభించి సానిటేషన్ విభాగానికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ ,వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు మరియు పురపాలక సంఘం సిబ్బంది పాల్గొనడం జరిగింది

## తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జవ్వాజి బృందం.



అక్షరవిజేత, మధిర
తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పటేల్ రమేష్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హైదరాబాదులో వారి కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మరియు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవ్వెల కృష్ణయ్య, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకట రవి మండల నాయకులు గంగినేని శ్యాంప్రసాద్ తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



అక్షరవిజేత, మధిర
మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు హాస్పటల్లో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కొరకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసిన చిలుకూరు గ్రామానికి చెందిన రావిరాల లక్ష్మికి మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కిసాన్ సేల్ అధ్యక్ష దుంప వెంకటేశ్వర రెడ్డికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, బొమ్మ కంటి హరిబాబు, సంపసాల రామకృష్ణమరియు వివిధ హెూదాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు హాస్పటల్లో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కొరకు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసిన చిలుకూరు గ్రామానికి చెందిన రావిరాల లక్ష్మికి మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కిసాన్ సేల్ అధ్యక్ష దుంప వెంకటేశ్వర రెడ్డికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, బొమ్మ కంటి హరిబాబు, సంపసాల రామకృష్ణమరియు వివిధ హెూదాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..



# మహబూబ్ నగర్ లో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన





అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో:
తెలంగాణ రాష్ట్రంలో వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ కలెక్టరేట్ ఆవరణలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఈరోజు మొక్క లు నాటారు. ఈ నేపథ్యంలోనే మహబూబ్ నగర్ జిల్లాలో పలు అభివృ ద్ధి పనులకు సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలో మొత్తం 396.09 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా రూ.353.66 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంవిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణం, దేవరకద్రలో రూ.6.10కోట్ల తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం, మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కెజివిబి భవన నిర్మాణనికి శంకుస్థాపన చేశారు.దీనిలో భాగంగా గండీడ్ లో రూ.6.20 కోట్లతో కెజివిబి భవన నిర్మాణం, పాలమూ రు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో టిపి, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులు, మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.37. 87 కోట్లతో సిసి రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం, మహబూబ్ నగర్ మున్సి పాలిటీలో రూ.276.80 కోట్లతో ఎస్ టిపి నిర్మాణా నికి శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సి టీలో రూ.42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సిం హ, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే లు, అధికారులు పాల్గొ న్నారు.

# ఘనంగా వేమన సిద్ధప్ప వరకవి 121వ జయంతి వేడుకలు

అక్షర విజేత సిద్దిపేట
హుస్నాబాద్ భార్గవాపురం నియోజకవర్గం కోహెడ మండలం తెలంగాణ వేమన సిద్దప్ప వరకవి 121వ, జయంతి వేడుకలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ప్రైయివేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు బ్రేడ్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ...“వినుడి మాయప్ప సిద్దప్ప విహితుడప్ప– కనుడి కరమొప్ప కవికుప్ప కనకమప్ప”.. అనే మకుటంతో సామాజిక అంశాలు ఇతివృత్తంగా అనేక పద్యాలు రచియించి సమాజాన్ని మేల్కొల్పిన సిద్దప్ప వరకవి రాజయోగి నాటి కరీంనగర్ నేటి సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శాలివాహన కుల దంపతులు లక్ష్మి పెదరాజయ్య కుమారుడు. 1903 వ, సంవత్సరం జూలై 9వ, తేదీన జన్మించిన సిద్దప్ప ఆ కాలంలో 7వ, తరగతి వరకు చదివారు. చిన్న తనం నుండే సాహిత్యం పట్ల అభిమానం కల్గిన వీరు సరస్వతీ కటాక్షంతో 40 వరకు గ్రంథాలను రచించారు. తెలుగు సాహిత్య చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. పండిత పామర జనులు సైతం అలవోకగా పాడుకునే విధంగా రచనలు చేసిన సిద్దప్ప పద్యాల్ని నేటికి ప్రతి భజన మండపాల్లలో పాడుతుంటారు. తెలంగాణ తొలి సమాజ కవి’గా, ’తెలంగాణ వేమన’గా వెలుగొంది



‘గోల్కొండ కవి’గా “గోల్కొండ కవుల సంచిక”లో ఒకరిగా వెలుగొందుతున్నారు.తెలుగు సాహిత్య చరిత్రలో శాలివాహన కులం నుండి మొల్ల తర్వాత సిద్దప్ప అంతటి ప్రాచుర్యం పొందారు. సాహిత్యంతో పాటు జ్యోతిషం, వాస్తు, ఆయుర్వేదం, యోగ విద్యల్లో ప్రావీణ్యం సాధించి తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటకలో భక్తులను, అభిమానులను చూరగొన్నారు. సిద్దప్ప జీవితం, సాహిత్యంపై పలు సదస్సులు జరిగాయి. విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరుగుతున్నాయి. తెలంగాణ పాఠ్యాంశాల్లో తొమ్మిదవ తరగతి తెలుగు వాచకంలో తన పద్యాల్ని కూడా పరిచయం చేశారు. వీరి రచనల్లో “సిద్దప్ప వరకవి జ్ఞాన బోధిని” నాలుగు భాగాలు విస్తృత ప్రజాధరణ పొందింది. తన రచనల ద్వారా సమాజ మూఢత్వాన్ని ముక్కుసూటిగా ఖండించిన సిద్దప్ప 1984 వ సంవత్సరం మార్చి 23న తనువు చాలించారు.ఆయన జ్ఞాపకార్థం ప్రతియేటా కార్తీక పౌర్ణమి రోజున వేలాది భక్తుల మధ్య ఆయన కుటుంబ సభ్యులు గుండారెడ్డిపల్లిలోని ఆశ్రమంలో గల సమాధి విగ్రహం వద్ద గురుపూజోత్సవం నిర్వహించడం ఆనవాయితిగా వస్తుంది.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరవాత సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లికి చెందిన గోల్కొండ కవి సిద్దప్ప వరకవిని గుర్తించడం శు భపరిణామం. ఇంటర్ ద్వితీయంలో, తొమ్మిదో తరగతి తెలుగులో సిద్దప్ప వరకవి రాసిన పద్యాలను “జ్ఞానబోధ” పేరుతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగులో పాఠ్యాంశంగా ప్రచురించారు. తెలంగాణ ప్రభుత్వం ముద్రించిన తెలుగువాచకం తొమ్మిదో తరగతిలో సిద్దప్ప వరకవి రాసిన పద్యాలను ప్రచురించి తగిన ప్రాధాన్యం ఇచ్చారు. తను రాసిన బాగా ప్రాచుర్యంలోనికి వచ్చిన సిద్దప్ప వరకవి నాలుగు భాగాలలోని రెండు పద్యాలను ప్రచురించారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బస్వారాజ్ లక్ష్మణ్ రజక, గ్రంథలయ పాలకులు చిట్యాల బాలరాజు, ముంజ కిషన్, ఎనగందుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పరిశీలించిన కలెక్టర్

## ... పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ బడులలో కొనసాగుతున్న పనులను వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. మాక్లూర్, నందిపేట్ మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు వీలుగా చేపట్టిన పనులను పరిశీలించారు. మాక్లూర్ మండలంలోని ముల్లంగి, బొంకన్పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాన్ని, నందిపేట్ మండలం డీఎస్.రాజనగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను, నర్సరీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. పాఠశాలల్లో వంట గది, వరండా, అదనపు గదులు, వాటర్ సంప్, టాయిలెట్స్ తదితర నిర్మాణాలు, మరమ్మతు పనులను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరా జరుగుతోందా, వాటర్ సప్లై కనెక్షన్ ఉందా, నీటి సరఫరా విషయమై సర్వే బృందాలు వచ్చి వివరాలు సేకరించాయా? అని ఆరా తీశారు. ఇప్పటికే చాలావరకు పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, ఇంకనూ పలు స్కూళ్లలో వివిధ దశల్లో కొనసాగుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన పనులను మాత్రమే చేపట్టాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. వర్షాకాలం సీజన్ అయినందున పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకుని, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వన మహెూత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. నర్సరీని సందర్శించిన సందర్భంగా, ఆయా రకాల మొక్కలు పెంచుతున్న తీరును పరిశీలించారు. వన మహెూత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. డీఎస్.రాజనగర్ గ్రామంలో స్థానికులు కలెక్టర్ ను కలిసి సీ.సీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విన్నవించగా, ఉపాధి హామీ పథకం కింద రోడ్లు, డ్రైనేజీలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మాక్లూర్, నందిపేట్ మండలాల ప్రత్యేక అధికారులు ముత్తెన్న, జగన్నాథ చారి, పంచాతీరాజ్ ఈ.ఈ భావన్న, ఎంపీడీఓ కిరణ్, ముల్లంగి గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఉమా తదితరులు ఉన్నారు.

## జేపీ తాండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం



అక్షర విజేత నంగునూర్:-
నంగునూర్ మండలం జెపి తండ గ్రామంలోప్రాథమిక పాఠశాల వద్ద ఉచిత దంత వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరిగిందిశ్రీనివాస సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ సిద్దిపేట వారి సౌజన్యంతో డాక్టర్ ఎల్ శ్రీనివాస్ గాఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందిపాఠశాలలో ఉన్న విద్యార్థులు గ్రామంలో దంత సమస్యలు ఉన్న ప్రజలు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారుకూడా ఈ కార్యక్రమంలో దంతాల రక్షణ పై విద్యార్థులకు గ్రామ ప్రజలకు పలు సూచనలు సలహాలు చేశారు జేపీ తాండగ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ కి వారి బృందానికి శాలువాతో సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రం గారు ఉపాధ్యాయురాలు శోభారాణి గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అంగన్వాడి టీచర్ వార్డ్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
జిల్లా ఎస్పీ శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో జడ్పీఎస్-ఎస్ స్కూల్ రాస్పల్లి గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది కాగాజ్ నగర్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళలపై హింస ఈవ్టీజింగ్ సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్ వాట్సప్ ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు షీ టీం కాగాజ్ నగర్ ఫోన్ నంబర్ 8712670565 కు సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మరియు సిబ్బంది షీ టీం సభ్యులు రమాదేవి సునీత పాల్గొన్నారు

## మారథాన్ వాల్ పోస్టర్ విడుదల



అక్షర విజేత సిద్దిపేట
ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామచంద్రరావు మాట్లాడుతూ 28 తారీకు రోజున సిద్దిపేట పట్టణం రంగనాయక సాగర్ ప్రాజెక్టుపై ఆఫ్ మారథాన్ సెకండ్ ఎడిషన్ ఉన్నందున ఉత్సవ వంతులైన యువతి యువకులు రన్నర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాపురెడ్డి, కార్యవర్గ సభ్యుడు రాజు, ఆర్ఎస్ఐలు వెంకటరమణ, నిరంజన్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవపేతంగా పీర్ల సావడి దర్గా ప్రారంభం.

### ప్రత్యేక పూజలు చేసిన ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు.



అక్షర విజేత తల్లాడ:
తల్లాడ పట్టణంలోని పాత తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన ముస్లిం సోదరుల పీర్ల సావడి దర్గాను మంగళవారం ప్రారంభించారు. తల్లాడ పట్టణానికి చెందిన పెద్దలు రాయల తిరుమలయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వివిధ పార్టీల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, రాయల రాము, గుంటుపల్లి వెంకటయ్య, గరిడేపల్లి వెంకటేశ్వరరావు(జి.వి.ఆర్), వ్యాపారవేత్తలు నంబూరు మోహన్ రావు, నంబూరు నారాయణరావు, తదితర గ్రామ పెద్దలు హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ముస్లిం సోదరులతో పాటు అన్ని వర్గాల ప్రజలు నూతన వస్త్రాలు ధరించి హస్సేన్, హుస్సేన్ స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. డప్పు వాయిద్యాలు, మేళ్ళ తాళాల నడుమ ఉత్సాహంగా దర్గా వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రముఖులకు పీర్ల ముజావర్ షేక్. ఈసూబ్ తో పాటు కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్




అక్షర విజేత సిద్దిపేట
ఈ కార్యక్రమంలో టూటౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఒకసారి అలవాటు పడితే జీవితాలు దుర్భరంగామారుతాయని చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు ఎవ్వరూ బానిస కావద్దని, తల్లిదండ్రుల పడుతున్న కష్టాన్ని చూసుకుంటూ చదువుకోవాలని సూచించారు. మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని చదువుకుంటే ఎక్కడైనా ఏ ప్రదేశం లోనైనా బతకవచ్చని తెలిపారు. మీరు ఉంటున్న ప్రదేశంలో కానీ మీకు తెలిసిన వారు కానీ ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు కానీ అమ్ముతున్నట్లుగానే తెలిస్తే వెంటనే స్కూల్ యాజమాన్యానికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ మధ్యకాలంలో కొరియర్ల పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయి వాటిపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పేర్కొన్నారు. లోన్ యాప్,, లాటరి, పార్ట్ టైమ్ జాబ్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పాన్ కార్డ్ అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్, పేర్లతో %శ్రీ% సైబర్ మోసాలు, మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకండి అప్రమత్తంగా ఉండండి. చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేసినచో అమౌంటు ఫ్రిజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం మరియు నకిలీ గిఫ్ట బాక్సులు, లోన్ యాప్ ,పార్ట్ టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదు ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారు కావున ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ శ్రీజ, బాలకృష్ణ హరి అకాడమిక్ ఇంచార్జ్ సుధాకర్, విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జవ్వాజి బృందం.



అక్షరవిజేత, మధిర
తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పటేల్ రమేష్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హైదరాబాదులో వారి కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మరియు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవ్వెల కృష్ణయ్య, మండల నాయకులు ఆవుల గురుబ్రహ్మం మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకట రవి మండల నాయకులు గంగినేని శ్యాంప్రసాద్ తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మోపెడ్ ను ఢీ కొట్టిన కారు వ్యక్తి మృతి



అక్షర విజేత కొండపాక,
మోపెడ్ ను కారు ఢీ కొట్టడం తో వ్యక్తి మృతి చెందిన సంఘటన దుద్దెడ శివారులో దర్గా కమాన్ సమీపంలో రాజీవ్ రహదారి పై మంగళవారం జరిగింది. కొండపాక మండలం సేలంపు గ్రామానికి చెందిన మల్లం శ్రీనివాస్ మంగళవారం ఉదయం పాల కోసం దుద్దెడకు మోపెడ్ పై వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తు దర్గా కమాన్ వద్ద యూ టర్న్ చేస్తుండగా హైదరాబాద్ నుంచి కరీంనగర్ కు వెళ్తున్న కారు ఢీ కొట్టింది. దాంతో ఆయన రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాలయకు గురై అక్కక్కడే మృతి చెందాడు. మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు చట్టాల పైన అవగాహన సదస్సు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ డివిజన్ పరిధిలోని రాస్పల్లి గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ, మహిళలపై హింస, ఈవ్టిసింగ్సైబర్ క్రైమ్లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షిటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్ బుక్, వాట్సప్, ఇన్స్ట గ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## సోషల్ మీడియాలో ఫ్యామిలీకి సంబంధించిన ఫోటోలు పోస్ట్ చేయవద్దు



అక్షర విజేత సిద్దిపేట
ఈ మధ్యకాలంలో చాలామంది ఫ్యామిలీ ఫోటోలు పిల్లల ఫోటోలు సరదాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు, సైబర్ నేరగాళ్లు యాక్ చేసి రకరకాల వాడుకుంటున్నారు, జాగ్రత్త తల్లి కూతుళ్ళ అనుబంధం పై కొందరు యూట్యూబర్లు చేసిన అసభ్య కామెంట్స్ పై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయము అందరికీ తెలిసిందే, మీ పిల్లల కుటుంబ సభ్యుల ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది. ఫోటోలకు ప్రైవసీ ఏర్పాటు చేసుకోవాలి, కొన్ని కొన్ని సందర్భాలలో మీ స్నేహితులు మరియు సన్నిహితులు మనకు పడిరానివారు వాటిని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా బాధ్యతగా ఉండాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పీర్ల సావిడి దర్గాలో నాయకుల ప్రత్యేక పూజలు.



అక్షర విజేత తల్లాడ:
తల్లాడ మండల కేంద్రంలో మంగళవారం దర్గాను ప్రారంభించారు. కొన్ని రోజుల వివిధ నుంచి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి మంగళవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, మండల నాయకులు సంగీతం సాయిచంద్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ముస్లిం పెద్దలకు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలు ప్రారంభమైనా విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకపోవడం దారుణమని ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య నిజామాబాద్ జిల్లా సమితి గా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి సౌకర్యాలపై సర్వే నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలతో పాటు ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, విద్యార్థులకు సరైన బాల, బాలికలకు టాయిలెట్స్ లేవన్నారు. దాంతోపాటు విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, శిథిలావస్థలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను ఉన్నాయని వాటి సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా విద్య శాఖ కార్యాలయం లో కోఆర్డినేటర్ శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేశామన్నారు. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు నవీన్, వంశీ,సుధాకర్ పాల్గొన్నారు.

# వెల్ నెస్ సెంటర్ ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్ ను నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద్ మకరంద్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్నటువంటి వెల్ నెస్ సెంటర్ అరకొర వసతులతో నడుస్తోందని, డాక్టర్లు కూర్చోవడానికి, ఒ.పి. సేవలందించడానికి ఇబ్బందిగా ఉందని, డెంటల్, ఈసీజీ, ఫిజియోథెరపీ సర్వీసులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. ఈ పరిస్థితిని సరిదిద్దాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ ను కలువడంతో పెన్షనర్ల కోరిక మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ మకరంద్ ,డిప్యూటీ కమిషనర్ ఇతర సిబ్బంది వెల్ నెస్ సెంటర్ ను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న ఎకామిడేషన్ సరిపోవటం లేదని, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు వెల్నెస్ సెంటర్ కో-ఆర్డినేటర్ కృష్ణవేణి, కమిషనర్ కు వివరించారు. ప్రక్కనున్న బాత్రూములు శుభ్రం చేసి వాడుకునే విధంగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా అందుబాటులో ఉన్న రూమ్స్ కూడా పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో అదనపు వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్ గారితో పాటుగా పెన్షనర్ల సంఘ నాయకులు రామ్మోహన్ రావు, ప్రసాద్ రావు, రాధా కిషన్, భోజారావు ,చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం నిషేధించిన వేల రూపాయల విలువ గల గుట్కాలు స్వాధీనం



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కే సంతోష్ సిద్దిపేట పట్టణం పటేల్ పుర తన ఇంటిలో ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కలిగి ఉన్నాడని అమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కలసి వెళ్లి ఇంటిలో తనిఖీలు చేయగా ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కాటన్ బాక్సులలో ప్యాక్ చేసి ఉన్నవి మొత్తం గుట్కా ప్యాకెట్ల విలువ 16,680/- గలవి పట్టుకున్నారు.సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిసేసిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# రంగనాయక సాగర్ పై బైక్ రైడ్ చేసిన వ్యక్తులను అరెస్టు చేసిన చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ



అక్షర విజేత సిద్దిపేట
నిందితుల వివరాలు కొత్తపల్లి పవన్ తండ్రి లక్ష్మయ్య, వయస్సు 19 సంవత్సరాలు.రాజమోని ప్రణీత్ తండ్రి యెల్లయ్య, వయసు 22 సంవత్సరములు, ఇద్దర నివాసం ప్రశాంత్ నగర్ సిద్దిపేట.ఆడెపు సాయి కృష్ణ తండ్రి బాలకిషన్, వయస్సు 19 సంవత్సరములు, గణేష్ నగర్ సిద్దిపేట పట్టణం.పై ముగ్గురు నిందితులు రెండు రోజుల క్రితం రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై ఒళ్ళు గగుర్పొడిచేలా బైకు రైట్ చేస్తూ ఇతర వాహనదారులను భయభ్రాంతులకు గురిచేసినారని ఫిర్యాదు రాగా పై ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి పై ముగ్గురు నిందితులను మంగళవారం రోజు అరెస్టు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు మరియు పరిసర ప్రాంతాలలో ఎవరైనా బైక్ రైడింగ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రంగనాయక సాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు నిఘాను పటిష్టం చేయడం జరిగిందన్నారు.

# ఆదర్శవాది యువ డాక్టర్ మృతి బాధాకరం

# దిలీప్ కు సిపిఐ నేతల నివాళి



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం : -అనారోగ్యంతో యువ డాక్టర్ మృతి చెందడం బాధాకరమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి నాగారపు అంజయ్య కుమారుడు డాక్టర్ నాగారపు దిలీప్ హైదరాబాద్లో వైద్యునిగా పనిచేస్తున్నాడు. వారం రోజుల క్రితం అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందాడు. మరణ వార్త తెలుసుకున్న సిపిఐ నాయకులు వారి స్వగృహంలో ఉంచిన దిలీప్ భౌతికాయాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగారపు అంజయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాగం మాట్లాడుతూ ఏడాది క్రితం దిలీప్ ఆదర్శ వివాహం చేసుకున్నాడని అందరం ఎంతగానో సంతోషించామన్నారు. కానీ ఆకస్మాత్తుగా దిలీప్ మరణించడం అత్యంత బాధాకరమన్నారు. యువ వైద్యునిగా ప్రజా సేవ చేయాల్సిన దిలీప్ మరణం వారి కుటుంబానికే గాక యావత్ సమాజానికి కూడా నష్టమేనన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, రిటైర్డ్ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు మిరియాల రంగయ్య, ఏఐటియుసి నాయకులు వెంకటేశ్వరరావు, నర్సయ్య, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు

# వైఎస్ఆర్ కి శాసన మండల చైర్మన్ ఘన నివాళి....





అక్షరవిజేత,భీమవరం:
భీమవరం గునుపూడి లో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి 75 వ జన్మదిన వేడుకలు శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు ఆద్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు, ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి, కేకు కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు,ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కామన నాగేశ్వరరావు, మావుళ్ళమ్మ టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, వైయస్సార్ పట్టణ అధ్యక్షులు తోట బోగయ్య, జడ్పిటిసి కాంగ్రేగుల నర్సింహ రావు,మాజీ కౌన్సిలర్లు కోడె యుగంధర్, జంగం మాణిక్యాల రావు, పాలవెల్లి మంగ, నల్లం రాంబాబు, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ పెనుమాల నర్సింహ స్వామి , వైసిపి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బలే ఏసుబాబు, గొల్లవానితిప్ప మాజీ సర్పంచ్ బోకూరి విజయ రాజు, వైయస్సార్ నాయకులు పాలపర్తి జోనా, నూకల జగన్, తాడేరు గణేష్ , తదితరుల పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూలై 10,2024
హైదరాబాద్

## మాజీ సర్పంచ్ పి శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా అనాధ ఆశ్రమంలో నిత్యవసర సరుకులు పండ్లుపంపిణీ! పబ్బ మహేష్ గుప్తా యువసేన!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు శివంపేట గ్రామ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ జన్మదినం సందర్భంగా ,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు దొంతి అనాధ ఆశ్రమంలో విద్యార్థిని విద్యార్థులకు నిత్యవసర సరుకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేటగ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజి పేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య, పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, పత్రాల త్రినేష్ గౌడ్, ఎం సింహం, వంజరి కొండలు బాసంపల్లి రామా గౌడ్, ముద్దగల రాజు, గొట్టుముక్కల దర్శన్, దడువాయి అశోక్, సంగని నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలుపరిష్కరించాలి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ.




అక్షరవిజేత, దేవరకొండ

నలగొండ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు ఉండడం వల్ల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు మరియు నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మంచినీరు,మూత్రశాలలు,మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలని, బెంచీలు సరిపడా ఏర్పాటు చేయాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని, యూనిఫాం పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో విజయ్, రాజశేఖర్, అభినవ్,శివ, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## హాస్టల్లో ఫుడ్ పాయిజన్ ముగ్గురు విద్యార్థినులకు అస్వస్థత



అక్షర విజేత.రామాయంపేట

మెదక్ జిల్లా రామయంపేట్ మండలం లో మోడల్ కాలేజ్ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్ అయ్యింది. ఉదయం టిఫిన్ తిన్నతర్వాత ముగ్గురు విద్యార్థినిలు అస్వస్థతకుగురయ్యారు. అనారోగ్య లక్షణాలు ఉన్నాయని అనుమానించిన 20 మంది స్టూడెంట్స్ నుట్రీట్ మెంట్ కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికిఅనారోగ్య లక్షణాలు ఉన్నాయని అనుమానించిన 20 మంది స్టూడెంట్స్ నుట్రీట్ మెంట్ కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికితరలించారు. వారిలో వాంతులతో అస్వస్థతకు గురైన శ్రీలత, శ్వేతాంజలి, అక్షయనుఅడ్మిట్ చేసుకుని చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాస్పిటల్ చేరుకుని వారిని పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించాలని ఉవారిలో వాంతులతో అస్వస్థతకు గురైన శ్రీలత, శ్వేతాంజలి, అక్షయనుఅడ్మిట్ చేసుకుని చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాస్పిటల్ చేరుకుని వారిని పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకుసూచించారు..

# నేల లో సేంద్రియ కర్భన పదార్ధం పెంచండి.

## వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ

అక్షర విజేత.రామయంపేట

మెదక్ జిల్లా రామయంపేట మండలం మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడటం ,ఎక్కువసార్లు భూమిని దున్నడం, పంట వ్యర్థాలను కాల్చడం ,ట్రాక్టర్ కేజీ వీల్ తో లోతుగా దమ్ము చేయడం ,సరైన పద్ధతిలో నీటిపారుదల వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడం, పంటల మార్పిడి చేయకపోవడం వంటి కారణాల చేత నేలలో సేంద్రీయ కర్బన పదార్థం తగ్గిపోతుంది సేంద్రియ కర్భన పదార్థం తగ్గడం వల్ల పంటకు మేలు చేసేటువంటి సూక్ష్మజీవులు మరియు వానపాముల సంతతి తగ్గిపోవడం వల్ల పంటల దిగుబడి గణనీయంగా తగ్గుతుంది నేల చౌడబారుతుంది నీటిని నిలుపుకొని ఉంచుకునే శక్తి తగ్గుతుంది ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ రైతులకు సేంద్రీయ కర్బన పదార్థం పెంపుపై అవగాహన కల్పిస్తుంది అందులో భాగంగా 60 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలను అందజేస్తూ పచ్చి రొట్ట విత్తనాలను నాటడం ద్వారా పచ్చిరొట్ట పంటలను పెంచడం వాటిని కలియ దున్నడం వల్ల కలిగే లాభాలను రైతులకు అవగాహన కల్పిస్తుంది ఇందులో భాగంగా ఈరోజు రామయంపేట మండలం కాట్రియాల గ్రామంలో పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జీలుగా జనుము వంటి పంటలను భూమిలో విత్తి 40 నుండి 45 రోజుల తర్వాత వాటిని కలియ దున్ని నట్లయితే ఒక ఎకరాకు 12 టన్నుల పచ్చి రొట్ట సేంద్రియ ఎరువు భూమిలో కలుస్తుంది ఈ విధానం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన పదార్థం పెరుగుతుంది పంటకు మేలు చేసేటువంటి సూక్ష్మజీవుల మరియు వానపాముల సంతతి పెరగడం వల్ల నేల సారవంతం అవుతుంది అదేవిధంగా పచ్చిరొట్ట పంటలైనటువంటి జీలుగా జనుము వేళ్లలోని బుడిపెల ద్వారా గాలిలోని నత్రజని ని నేలలో నిక్షిప్తం చేయడం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది రసాయన ఎరువుల వాడకం తగ్గడం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం పెరిగే అవకాశం ఉంది అదేవిధంగా నీటిని నిలుపుకునే శక్తి పెరుగుతుంది సేంద్రీయ కర్బన పదార్థం పెంచడం వల్ల నేల కోతకు గురికాకుండా అరికడుతుంది మరియు భూమిలో భూ భౌతిక రసాయన మార్పుల వల్ల పంట యొక్క వేర్లు లోతుగా చొచ్చుకొని పోయి అందుబాటులో లేనటువంటి పోషకాలను అందుబాటులోనికి అయ్యేవిధంగా సేంద్రియ కర్బన పదార్థం ఉపయోగపడుతుంది ఈ ప్రక్రియ ద్వారా పంట దిగుబడి పెరిగి రైతుకు



ఆదాయం పెరుగుతుంది ఇది పప్పు జాతి పంట కాబట్టి వరి వేసేటువంటి రైతులు ఈ పంటను వేసుకున్నట్లయితే పంట మార్పిడి కూడా జరుగుతుంది పంట మార్పిడి జరగడం వల్ల వరి పంటలో వచ్చేటువంటి చీడపీడలు తెగులు ఉధృతి తగ్గి వీటిని నివారించుకునేటువంటి పురుగుమందులు తెగులు మందులపై ఖర్చు రైతుకు కలిసి వస్తుంది కాబట్టి రైతులు తప్పనిసరిగా సేంద్రియ కర్బన పదార్థం పెంచే విధంగా పచ్చిరొట్ట పంటలను పెంపకం ,పంటల మార్పిడి, చెరువు నల్ల మట్టిని తోలడం, తక్కువసార్లు దున్నడం మోతాదుకు మేరకే రసాయన ఎరువుల వాడకం సరైన సమయంలో నీటిపారుదల ఏర్పాటు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టినట్టయితే సేంద్రియ కర్బన పదార్థం పెంపొందించే అవకాశం ఉంది సేంద్రియ కర్బన పదార్థం పెరగడం ద్వా ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగే అవకాశం ఉన్నందున రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట పంటలను పెంచి 40-45 రోజుల తర్వాత కలియ దున్నాలి , నేలలో కలియ దున్నేటప్పుడు సింగిల్ సూపర్ ఫాస్పేట్ 100 కేజీలు లేదా వేస్ట్ డీకంపోజర్ ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో వారం రోజులపాటు మాగబెట్టి పచ్చిరొట్ట పంటలను కలియ దున్నెటప్పుడు చల్లుకున్నట్లయితే ఈ పచ్చిరొట్ట ఎరువు తొందరగా కుళ్ళిపోయి భూమిలో సేంద్రీయ కర్బన పదార్థం పెరిగే అవకాశం ఉంది ఈ కార్యక్రమంలో రైతులు మరియు వ్యవసాయ విస్తీర్ణాధికారి సాయి కృష్ణ పాల్గొన్నారు

# గునుపూడిలో ఘనంగా ఆత్మీయ పౌర సత్కార సభ...

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ... శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు...**

**భీమవరంకు ఎయిర్ పోర్ట్ తీసుకుని వద్దాం...**

**ల్యాండ్ సదుపాయాన్ని మేము అందిస్తాం...**

**కేంద్ర మంత్రి వర్మను కోరిన ఎమ్మెల్యే అంజిబాబు...**

**భీమవరంకు మాస్టర్ రింగ్ రోడ్డు కూడా ఏర్పాటు**

అక్షరవిజేత,భీమవరం:

భీమవరం గునుపూడిలోని నల్లం వారి కళ్యాణ మండపం లో నల్లం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలోఘనంగా ఆత్మీయ పౌర సత్కార సభ ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి మరియు ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మరియు స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరం ఎంతో అభివృద్ధి చెందుతున్న పట్టణమని,భీమవరం నుంచి ఎంతో మంది ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉంటారని,డొమెస్టిక్ ప్లేట్స్ ఏర్పాటు మరియు పట్టణ ప్రజలు భీమవరంకు ఎయిర్ పోర్ట్ తీసుకుని రావాలని కోరుతు న్నారని, ల్యాండ్ సదుపాయాన్ని మేము. సమకూరు స్తామని, అనుమతి తీసుకుని రావాలని కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మను ఎమ్మెల్యే పులపర్తి.రామాంజ



నేయులు (అంజిబాబు) కోరారు. అలాగే భీమవరం కు మాస్టర్ రింగ్ రోడ్డు కూడా ఏర్పాటు, వీటికి కూడా కేంద్ర ప్రభుత్వం సహకారం ఎంతో అవసరమని, భీమవరం పట్టణాన్ని వచ్చని పట్టణంగా తీర్చిదిద్దుతానని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గుల్ల చేసిందని, కూర్చున్న కూర్చునే తాకట్టు పెట్టేసిందని అన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నారని, ప్రజల ఆశయాలను నెరవేరు స్తామని, త్వరలోనే డంపింగ్ యార్డ్ సమస్యను కూడా తీరుస్తామని,పితాపురం, భీమవరంకు పవన్ డంపింగ్ యార్డ్ తీసుకుని వస్తామని. పవన్ కళ్యాణ్ చెప్పారని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.కేంద్ర సహాయమంత్రి వర్మ మాట్లాడుతూ భీమవరం అభివృద్ధికి కావలసిన నిధులను కేంద్రంతో మాట్లాడి సాధ్యమైనంత మేరకు భీమవరం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు లను ఆత్మీయ పౌర సత్కారం చేశారు.

# ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి బత్తుల

అక్షర విజేత బూర్గంపాడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో ఉపాధి కార్మికులతో వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు.వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. వారి యొక్క ఆవేదన అంతా ఇంత కాదు

మే నెల జూన్ నెలలో చేసిన ఉపాధి డబ్బులు ఇంత వరకు పడలేదని మాకు తింటానికి భోజనం కూడా ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, బూర్గంపాడు మండలంలో 18 గ్రామపంచాయతీలలో ఇదే పరిస్థితి రెండు నెలల నుండి ఉపాధి కార్మికులకు డబ్బులు రాక ఇబ్బందులకు గురవుతున్నారు, జులై నెలలో రైతు వారిగా పని కూడా దొరికే పరిస్థితి లేదు.వ్యవసాయం ఇప్పుడే మొదలు అయ్యింది కాబట్టి పనులు దొరికే పరిస్థితి లేదు అందుకు మే నెల జూన్ నెలలో చేసిన ఉపాధి డబ్బులు కూడా రాకపోవడం వల్ల మేము ఎలా బతకాలని ఆవేదంతో ఉన్నారు, అందుకు వెంటనే అధికారులు



ప్రభుత్వం ఉపాధి కార్మికుల యొక్క వేతనాలు బ్యాంకులో ఎయ్యాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమా లలిత పుల్లయ్య ఆదెమ్మ విజయలక్ష్మి పుల్లమ్మ రవణమ్మ తదితరులు పాల్గొన్నారు,

## గుంతల రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలి

### ఆర్ అండ్ బి అధికారులతో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : వర్షా కాలం దృష్టిలో ఉంచుకొని నిజామాబాద్ నగరంలో గుంతల మయమైన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అధికారులను అదేశించారు. మంగళవారం నగరంలో ఆర్ అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీయూఎఫ్ఐడీసీ ఫండ్ లో మిగిలిన పనులు కూడా వెంటనే పూర్తి అయ్యేటట్టు చూడాలన్నారు. ఎక్కడైనా కొత్త రోడ్డులు వేసినప్పుడు మంచి క్వాలిటీ తో వేయాలని లేదంటే ఎవ్వరిని ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. రోడ్డులు మరమ్మతుల కోసం తవ్విన తరువాత ఆ గుంతలను వెంటనే పూడ్చివేయాలని ఆదేశించారు. నాగారం లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లకు రిపైర్స్ చేయించి లబ్దిదారులకు అందించేలా చూడాలని కోరారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్ వద్ద ఉన్న స్టలం లో స్పోర్ట్స్ ట్రాక్ ను నిర్మించాలని, ప్రభుత్వ స్థలాలలో మినీ స్టేడియం నిర్మాణం కొరకు, సోనీ ఫంక్షన్ హాల్ వద్ద నిర్మించబడుతున్న బ్రిడ్జి పనులు శరవేగంగా పూర్తి చేయాలని, అర్సపల్లి ఆర్ వోబి బ్రిడ్జ్ ను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ సమీక్షలో సూపరింటెండెంట్ ఇంజనీర్ గజవాడ హనుమంతరావు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ , ఎఈ సాయి కుమార్ ,ఎఈ గంగాధర్ .ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ నాగరాణిను కలిసిన ఎమ్మెల్యే అంజిబాబు...



లిఅక్షరవిజేత,భీమవరం :
జిల్లా కలెక్టర్ చదలవాడ నాగమణిని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) సోమవార. కలెక్టర్ ఛాంబర్ లో కలిశారు. భీమవరంలో ప్రభుత్వా సుపత్రిలో వైద్యుల కొరత ఉందని, ప్రత్యేక వైద్యులను ఏర్పాటు చేయాలనీ, ఎక్కువ మంది ప్రయివేట్ ఆసుపత్రిలనే ఆశ్రయిస్తున్నారని, వ్యవసా యానికి కావలసిన సాగు నీరు, త్రాగునీరు, వైద్యం తదితర విషయాలపై మాట్లాడారు. భీమవరం అభివృద్దే లక్ష్యమని, పట్టణ అభివృద్ధికి కలిసి కట్టుగా పని చేద్దామని, మీకు మా సహకారం ఎప్పుడు ఉంటుందని, ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటానని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అదే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్యను కూడా ఎమ్మెల్యే అంజిబాబు కోళ్ల నాగేశ్వరావు వీరమల్లు సూర్యచంద్రరావు కలిశారు.

## రాష్ట్ర మంత్రి సీతక్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



అక్షరవిజేత, జైనూరు:
తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) జన్మదిన సందర్భంగా జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ %ర్% సెల్ చైర్మన్ కె. విశ్వనాథ్,మండల అధ్యక్షులు అబ్దుల్ ముకీద్, సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్, దుక్రె సుభాష్ పెందోర్ ప్రకాష్, సుద్దాల ఆనంద్, దండుగుల మహేష్ అయూబ్ ఖాన్,కనక సుదర్శన్, కుంర శంకర్, అడా అమృత్,మెస్రం శంకర్,సోయం మోతిరామ్ పాల్గొని మంత్రి సీతక్క కి జన్మదిన శు భకాంక్షలు తెలియజేశారు.

## కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం ధర్నా : సీ ఐ టి యు




జోగులాంబ గద్వాల జిల్లా అక్షర విజేత ప్రతినిధి
కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని మండలాల్లో ఉన్న కార్మిక వర్గం బుధవారం నాడు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి పిలుపునిచ్చారు, కార్మికుల కోరికల దినాన్ని జయప్రదం చేయాలని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ కార్మికులతో, పాత బస్టాండ్ వద్ద ప్రైవేట్ ఎలక్ట్రీషన్ కార్మికులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకట స్వామి మాట్లాడుతూ కార్మికులు తమ కోరికలను వ్యక్తపరచుకునేందుకు గత కొంతకాలం నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని నేడు మండల కేంద్రాల వద్ద జరిగే ధర్నా లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్మిక వర్గానికి కనీస వేతనాలు అందజేయ కుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించకుండా పిఎఫ్ ఈఎస్ ఐ వంటి సౌకర్యాలకు దూరం చేసి కార్మికులతో శ్రమ దోపిడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ ధర్నా లో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. అత్యున్నత న్యాయ స్థానమే సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని గత కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వానికి సూచించిన పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కార్మికవర్గం పోరాడి సాధించుకున్న హక్కులపై ఉక్కు పాదం మోపు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా కార్మిక వర్గ సమస్యలపై కార్మిక సంఘాల నాయకులను పిలిపించి చర్చలు చేసే సాంప్రదాయాన్ని విడిచిపెట్టి కార్మికులకు సంబంధించిన చట్టాలు చేసేటప్పుడు సమగ్ర చర్చలు చేయకుండా ఏకపక్షంగా చట్టసభలలో కార్మిక చట్టాలను ఆమోదింప చేసుకొని అమలు పరు స్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సి ఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘటన కోశాధికారి మహేష్ ప్రైవేటు ఎలక్ట్రీషన్ కార్మికులు గోపి తిమ్మప్ప పరుశురాం రఘు జమ్మన్న సుధాకర్ సతీష్ వీరేష్ నాగమ్మ సీతమ్మ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## సమస్త మానవాళికి భగవతద్గీతే ఆదర్శం

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ






అక్షర విజేత, నిజామాబాద్ సిటీ : సమస్త మానవాళికి భగవద్గీత ఆదర్శమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని శ్రద్దానంద్ గంజ్ లోని ఉమామహేశ్వర ఆలయంలో అయ్యప్ప భక్త బృందం నిర్వహిస్తున్న శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనాలకు కి స్వామి బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ ఇందూర్ నగర ప్రజలకు భగవత్ గీత భోదనలు నిర్వహిస్తున్నారు. ప్రతి హిందువు చిన్న, పెద్ద వయస్సుతో నిమిత్తం లేకుండా భగవత్ గీత చదవాలని, వినాలని, వ్యక్తి ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవడం వలన మనస్సు ఉల్లాసంగా ఉంటుందని, మానసిక ప్రశాంతతా దొరుకుతుందన్నారు. వేదాలు, ఉపనిషత్తుల సారమే భగవత్ గీత అని, వ్యక్తిలో భక్తి భావాలు పెంపొందించుకోవడం వలన మనిషి ధర్మం వైపు అడుగులు వేస్తారని, సేవ భావాలు పెంపొందుతాయని అన్నారు. ప్రతి మనిషి జీవితం ఒక రణరంగమే అని మనిషి నిరాశ నిస్పృహలకు లోనైనప్పుడు భగవత్ గీత ఒక మార్గాన్ని చూపెడుతుందని, ఆనాడు అర్జునికి శ్రీ క్రిష్ణ పరమాత్ముడు చేసిన ఉపదేశామే భగవత్ గీత అని శ్రీ శ్రీ స్వామి బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనము ఉంటుందన్నారు. 10న బధవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు జరగబోయే రుక్మిణి కళ్యాణం తధానంతరం అన్న ప్రసాదంకు నగర ప్రజలు కుటుంబ సమేతంగా స్వామివారి కృపకు పాత్రులు కాగలరని, భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## బిచ్కుందలో ఏటీఎం చోరీ




అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
ఎవరైనా ఏటీఎంకు వెళ్లి డబ్బులు డ్రా చేస్తారు కానీ ఏటీఎంనే ఎత్తుకెళ్లారు ఈ ఘటన కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో జరిగింది. మండల కేంద్రంలోని ఎస్బిఐ ఎటిఎం మంగళవారం ఉదయం 3 గంటలకు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. రాత్రి మూడు గంటల సమయంలో చోరీ జరిగినట్టు సమాచారం అందగా బ్యాంక్ అధికారులు పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే దొంగలు అక్కడి నుంచి పారిపోయారు. బ్యాంకు మేనేజర్ తెలిపిన వివరాలు ప్రకారం ఏటీఎంలో 395,000రూ దొంగతనం జరిగింది. బ్యాంక్ అధికారులు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపడతామని పోలీస్ అధికారులు తెలిపారు.

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైఎస్సార్...

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ వజ్రోత్సవ వేడుకలు



అక్షరవిజేత,భీమవరం :
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ఆంకెం సీతారామ్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వజ్రోత్సవ వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీతారామ్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆనాడు ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి రాష్ట్రమంతా పాదయాత్ర చేశారని, ఆయన అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ బకాయిలను రద్దుచేసి రైతులకు మేలు చేయడంతో పాటు, పావలా వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణాలు అందించి మహిళల ఆర్థిక అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి బడుగుజ్ బలహీన వర్గాల, పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు ఉన్నత చదువులు చదివే అవకాశాన్ని కల్పించి వారిని ఇంజనీర్లు, డాక్టర్లు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డిదేనని అని అన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్యం రాజు ( జేఎస్ ఆర్) మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసిన రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహాలను కూడా నిర్మించారని అన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఆనాడు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో సువర్ణ పాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని ప్రజలు తమ గుండెల్లో చిరస్థాయిగా నింపుకున్నారని అన్నారు. కార్యక్రమంలో నాగకేశవ్ బాబు, బొణం రవికుమార్, రామరాజు, చింతా అది శేషు, కొల్లు సత్య శ్రీనివాస్, సోడదాసి గంగయ్య, సోడదాసి సిల్వియా, పీ రత్నమణి, ఏ మర్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

**- హరితహారం భాగంగా మొక్కలు నాటిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి**



అక్షరవిజేత,రాజేంద్రనగర్ :
ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం తోండుపల్లి గ్రామంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కూడా శంషాబాద్ మండలంలో కొన్ని వందల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.ఇప్పుడున్న ప్రభుత్వం కూడా హరితహారం కార్యక్రమం ముందుకు సాగడం ఎంతో అదృష్టం అన్నారు. ప్రకృతి ప్రదర్శన కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రకాష్ గౌడ్ కోరారు.ఈ హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టవచ్చని అన్నారు. అదేవిధంగా వర్షాలు కూడా ఎక్కువ కురుస్తాయని అన్నారు.ఇలా మొక్కలు పెట్టి వదిలేయడమే కాకుండా మున్సిపల్ కార్మికులు మొక్కలకు నీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా వర్షాలు కూడా ఎక్కువ కురుస్తాయని అన్నారు.ఇలా మొక్కలు పెట్టి వదిలేయడమే కాకుండా మున్సిపల్ కార్మికులు మొక్కలకు నీటి సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూలై 10,2024
హైదరాబాద్

## రైతు భరోసా డబ్బులు వెంటనే జమ చేయాలి.

### -దేవేందర్ రావు పేర్యాల పాక్స్ ఛైర్మెన్ - కోహెడ.



అక్షరవిజేత, కోహెడ:
తెలంగాణలో వ్యవసాయ పనులు ప్రారంభమయి నెల రోజులకు పైగా కావస్తున్నా, ఇంతవరకు ప్రభుత్వం రైతులకు పెట్టుబడి కోసం ఇచ్చే రైతు భరోసా ఇవ్వకపోవడం చాలా బాధాకరం.తెలంగాణ రైతాంగం వర్షాకాల వ్యవసాయ పనులు నైరుతి రుతుపవనాల రాకతో జూన్ మొదటి వారంలో ప్రారంభిస్తారు. ఈ సంవత్సరం గత సంవత్సరం కన్నా ముందే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించడంతో దుక్కులు దున్నడం,విత్తనాలు పెట్టడం వంటి పనులు అన్నీ దాదాపుగా పూర్తి కావస్తున్నవి. వరి నార్లు నాటుకు వచ్చినా నాట్లు వేయడానికి డబ్బులు లేక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ప్రతీ సంవత్సరం ఎకరానికి వర్షాకాలం ఐదు వేలు,యాసంగికి ఐదు వేల చొప్పున పంట పెట్టుబడి కోసం గత ప్రభుత్వం రైతులకు ఇచ్చేది. ఎన్నికల హామీలో భాగంగా ఆ పెట్టుబడి సహాయం ఫసలుకి ఏడు వేల ఐదు వందల చొప్పున ఇస్తామని హామి ఇచ్చి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం ఈరోజు వరకు పంట పెట్టుబడి సహాయం గురించి పట్టింపు లేకుండా ఎంతసేపు వాళ్ళ పార్టీ అధ్యక్షుడి ఎన్నిక గురించి, మంత్రి వర్గ విస్తరణ గురించి డిల్లీ తిరగడానికే సరిపోతుంది.రోహిణి,మృగశిర,ఆరుద్ర కార్తెలు అయిపోయి పునర్వసు కార్తె వచ్చినా తెలంగాణ వెన్నుముకగా ఉన్న రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం రైతులకు అన్యాయం చేయడమే. రైతులు నారు పోసుకుని నెల దాటి నారు ముదిరిపోతుంది, నాటు వేయాలంటే దున్నడానికి ఎకరానికి ఏడు వేలు,నాటు కూల్లు ఐదు వేలు, నారు పీకి మోయడానికి వెయ్యి, ఎరువులు రెండు వేలు... అంటే దాదాపుగా ఏకరాకి పదిహేను వేల ఖర్చు వస్తుంది. పరిస్థితి ఇలాగే కొనసాగి నారు ముదిరితే ఈ వర్షాకాలం పంట సగం మంది రైతులు వదిలేసే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రభుత్వం స్పందించి రైతు భరోసా డబ్బులు వెంటనే జమ చేయాలి అని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నాను.

## దుబ్బాక ప్రజలే నా ఆశా శ్వాస

### పని చేసే వారికె పట్టం కట్టిన మెదక్ ప్రజలు




అక్షర విజేత, దుబ్బాక
అలె నరేంద్ర తరువాత మెదక్ లొ బీజేపీ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరు పనిచేశారని వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతున్నాని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు.మెదకులో డబ్బు సంచులతో వచ్చిన ప్రజలు పని చేసే వారికీ మాత్రమే పట్టం కట్టారని ఎంపీ అన్నారు.సిద్ధిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఏర్పాటు చేసిన ఓటర్ మహాశాయుల కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ మధవనేని రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు .ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దుబ్బాక ప్రజలు నా ఆశా శ్వాస అని అన్నారు.మెదక్ ఎంపీగా బీజేపీ పార్టీ నుండి నన్ను అధిక మెజార్టీ తో గెలిపించారాని అయన అన్నారు. మెదక్ లొ డబ్బులకు లొంగకుండా పనిచేసే వారికి పట్టం కట్టరన్నారు.ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచట్టాలని పిలుపు నిచ్చారు .రాష్ట్ర ప్రభుత్వం మీద మెదక్ ఎంపీ మండిపడ్డారు.స్థానిక సంస్థఎన్నికల జరుపడానికి సీఎం కు శాతకావడం లేదన్నారు .ప్రతి ఒక్కరు తమ ఆత్మ విశ్వాసాన్ని కోల్పోవద్దు అన్నారు. ఈ కార్యక్రమం లొ బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## వ్యాధులు భారిన పడకుండా ప్రతి ఒక్కరినీ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని

అక్షర విజేత సిద్దిపేట
మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమీటి సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షత జరిగింది.ముందుగా ప్రోగ్రామ్ ఆపిసర్ డాక్టర్. విజయ రాణి వర్షకాలం లో ఎదుర్కనే చర్యల గుర్చి క్లుప్తంగా వివరించారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గ్రామములో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేయాలని, ఎవరికైనా డయేరియా తో బాధపడుతున్నట్లయితే వెంటనే తగు చర్యలు తీసుకొని ఎలాంటి ప్రాణహాని లేకుండా కాపాడాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు.అన్ని అంగన్వాడి కేంద్రాల్లో మరియు పాఠశాలలో వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ముఖ్యంగా చేతుల శుభ్రత పైన వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలి.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో, జిపి లో తగినన్ని ఓఆర్ఎస్ మరియు జింకు టాబ్లెట్లు అందుబాటులో ఉంచాలి.జిల్లాలో రక్షిత మంచినీరు సరఫరా చేసే విధంగా సంబంధిత నీటిపారుదల శాఖ వారు చర్యలు తీసుకోవాలని అలాగే క్లోరినేషన్ ప్రక్రియ సైతం పర్యవేక్షణ చెయ్యాలి.





ఆశా కార్యకర్త గ్రామంలో డయేరియాతో బాధపడుతున్న వారిని గుర్తించి లైన్ లిస్టును సిద్ధం చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి, ఎమ్మార్వో ఎంపీడీవో ఇవ్వాలని ఆదేశించారు.గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ లలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాకాలంలో సాధారణంగా అంటూ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నది కాబట్టి అందులో ప్రధానంగా డయేరియా ఎక్కువైతే ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. ఎవరికైనా డయేరియా లక్షణాలు ఎక్కువ ఉన్నట్లయితే వెంటనే వారిని ఉన్నతమైన ప్రభుత్వ దవాఖానకు పంపాలి. ప్రతి ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రతి ఒక్కరూ ఈ డయేరియాను అంతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నం.ఈ కార్యక్రమము ఆగస్టు 31 వరకు నిర్విరామంగా జరుగుతుందని తెలిపారు. డయేరియా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు తీసుకొని ఆరోగ్యంగా ఉండేటట్లు సహకరించాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో డిఎంఆండ్ఎచ్ఓ డా. పుట్ల శ్రీనివాస్, డిఆర్డిఎ పీడి జయదేవ్ ఆర్యా, డిపిఓ దేవకి దేవి, డీడబ్ల్యూవో శారద, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డబ్లుఎస్ ఈఈ గిరిధర్, మున్సిపల్ కమిషనర్లు, ఆర్సిఓ నిర్మల, డిప్యూటీ డిఎంఆండ్ఎచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అందరూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి ఎమ్మెల్యే జారే

### - అధికారులతో సర్వసభ్య సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

అక్షరవిజేత,అన్నపురెడ్డిపల్లి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండలంలోని అన్నిశాఖల అధికారులు సిబ్బందితో కలిసి ప్రస్తుతం మండలంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల మీద సర్వసభ్య సమీక్షా సమావేశం నిర్వహించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ప్రతి అధికారి ప్రతి ఉద్యోగి తమ తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తు మంచి గుర్తింపు తెచ్చుకోవాలని. సూచించి ప్రజలు నాకు అవకాశం ఇచ్చింది ప్రజాసేవా చేస్తూ వారి కష్టసుఖాలలో తోడుంటానని నేను అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే మీరంతా విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అలసత్వం వహించితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం త్వరలోనే పదవీకాలం ముగుస్తున్న మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన్ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు.అనంతరం పదవీకాలం ముగుస్తున్న ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు, అన్ని శాఖల



అధికారులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరగతిన పనులు పూర్తి చేయండి అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల

### - సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి తుమ్మల స్థానిక శాసనసభ్యులు జారే

అక్షరవిజేత,ములకలపల్లి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ. ఇరువురు కలిసి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లను పరిశీలించి స్థానిక ఇరిగేషన్ ఆఫీసులో జిల్లా ఇరిగేషన్ మరియు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరంమీడియా సమావేశం ఏర్పాటు చేసి విదేశీ టెక్నాలజీతో నిర్మించిన పంప్ హౌస్ ల మోటార్ల చెకింగ్ కోసం చైనా నుంచి నిపుణులు రావలసి ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వము మరియు కేంద్ర ప్రభుత్వము వారిని త్వరలోనే రప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు వచ్చిన తర్వాత పనులు ప్రారంభించి ఏన్కూర్ లింకు కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు అతి త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నీటిని అందించి రైతుల కళ్ళలో ఆనందం చూడాలని వ్యవసాయ రంగ అభివృద్ధికి నాంది పలకాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా



ఉన్నతాధికారులు,జిల్లాస్థాయి కాంగ్రెస్ నాయకులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారకులైనవారిని వెంటనేఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలి

### - కాంగ్రెస్ పార్టీఎస్సిసెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి.రవి

అక్షరవిజేత,ములకలపల్లి :
భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ మండల అధ్యక్షులు పాలకుర్తిరవి మాట్లాడుతూ, అశ్వారావుపేట మండలంలో ఒక దళితుడైన ఎస్.ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఉన్నత విద్యను అభ్యసించి ఒక ఉన్నత ఉద్యోగంలో ఉన్నటువంటి ఎస్ఐ ప్రజలకు మరింతసేవలు అందించాల్సిన ఆయన ఆత్మహత్య చేసుకోవటం చాలాబాధాకరం. ఈఆత్మహత్యకు కారణమైన అగ్రకులాల అధికారులు వారిని తక్షణమే విధులనుండి తొలగించాలి ఈకుల అహంకార భావంవలన ఒకనిండు ప్రాణం బలైపోయింది.ఆత్మహత్యకు కారకులైనటువంటి సీ.ఐ మరియు కానిస్టేబుల్ లను ఉద్యోగం నుంచి వెంటనేతొలగించాలి ఎస్.ఐ పట్ల వ్యవహరించినటువంటి తీరును నిరసిస్తూవారిని తక్షణమే ఉద్యోగం నుంచి తీసివేయాలని ఇటువంటి అగాయిత్యాలకు పాల్పడుతున్నఎవరినైనా సరే తక్షణమే శిక్షించాలని.అశ్వరావుపేటలో ఇలామరెన్నో దళితులపట్ల కులఅహంకారం, చూపిస్తున్నటువంటి వారందరినీ ప్రభుత్వము శిక్షించాలి అని కోరారు.

భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ మండల అధ్యక్షులు పాలకుర్తిరవి మాట్లాడుతూ, అశ్వారావుపేట మండలంలో ఒక దళితుడైన ఎస్.ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఉన్నత విద్యను అభ్యసించి ఒక ఉన్నత ఉద్యోగంలో ఉన్నటువంటి ఎస్ఐ ప్రజలకు మరింతసేవలు అందించాల్సిన ఆయన ఆత్మహత్య చేసుకోవటం చాలాబాధాకరం. ఈఆత్మహత్యకు కారణమైన అగ్రకులాల అధికారులు వారిని తక్షణమే విధులనుండి తొలగించాలి ఈకుల అహంకార భావంవలన ఒకనిండు ప్రాణం బలైపోయింది.ఆత్మహత్యకు కారకులైనటువంటి సీ.ఐ మరియు కానిస్టేబుల్ లను ఉద్యోగం నుంచి వెంటనేతొలగించాలి ఎస్.ఐ పట్ల వ్యవహరించినటువంటి తీరును నిరసిస్తూవారిని తక్షణమే ఉద్యోగం నుంచి తీసివేయాలని ఇటువంటి అగాయిత్యాలకు పాల్పడుతున్నఎవరినైనా సరే తక్షణమే శిక్షించాలని.అశ్వరావుపేటలో ఇలామరెన్నో దళితులపట్ల



కులఅహంకారం, చూపిస్తున్నటువంటి వారందరినీ ప్రభుత్వము శిక్షించాలి అని కోరారు.

# దుబ్బాక శ్రీవాణి పాఠశాల యాజమాన్యం దురుసు ప్రవర్తన

**పాఠశాలలో చదివే విద్యార్థుల రక్షణ విషయంలో తల్లిదండ్రులు అడుగగా నిర్లక్ష్యంగా సమాధానం**

**మీకు చాతనైతే నా స్థానంలో కూర్చొని మాట్లాడండి ఎక్కువ మాట్లాడకండి అని తల్లిదండ్రులను వారి బంధువులను బెదిరిస్తున్న వైనం..**



అక్షర విజేత, దుబ్బాక
సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని ప్రయివేట్ పాఠశాల శ్రీవాణి స్కూల్ యాజమాన్యం యూ కే జి చదువుతున్న జాశ్విక అనే విద్యార్థి పాఠశాల ముగింపు సమయంలో ఇంటికి వెళ్లే క్రమంలో వేరొక పేరెంట్ గారిడియన్ ఎక్కించుకొని వెళ్లగా విద్యార్థిని తల్లిదంద్రులు పేరెంట్స్ గంటకు పైగా ఆందోళన చెందారు. మా పాప ఏది ఎక్కడ అని స్కూల్ యాజమాన్యంను అడగగా నిర్లక్ష్యం గా సమాధానం చెప్పారని తెలిపారు. గంటకు తరువాత జాశ్విక అనే విద్యార్థి పాఠశాలకు చేరుకున్నదని,పిల్లలను ఇంటికి చేర్చే క్రమంలోస్కూల్ యాజమాన్యం సెక్యూరిటీ కల్పించడం లేదని...పాఠశాలకు గ్రౌండ్ లేదని పాఠశాల రోడ్డు పక్కనే ఉండడంతో బస్సులు ఇతర వాహనం లు వచ్చి పోతాయని కానీ ఎటువంటి సూచిక బోర్డ్ లు పెట్టలేదని అన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల రక్షణ విషయంలో తల్లిదంద్రులు అడుగగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని నా స్థానంలో కూర్చొని నువ్వు ఉండి చూడు అని అనడం విడ్డురం ఉందని అన్నారు. ఈ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..చరవాణి ద్వారా స్థానిక మండల విద్య అధికారి తో విద్యార్థిని బంధువులు మాట్లాడగ శ్రీ వాణి విద్య సంస్థ పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రయివేట్ పాఠశాల రూల్స్ కి విరుద్ధంగా నడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ రాజు,దుబ్బాక పి ఏ సి ఎస్ వైస్ చేర్మెన్ విద్యార్థిని బంధువులు తునికి సురేష్,,గోపి,సురేష్ తదితరులు ఉన్నారు.

# భూ కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తిపై. చర్యలు తీసుకోవాలి.



అక్షర విజేత మందమర్రి
స్థానిక కేకే ఓసి పక్కన ఉన్న సమాధుల స్థలాన్ని పవన్ కుమార్ అనే వ్యక్తి ట్రాక్టర్ తో దునించి సమాధులను తొలగిస్తూ కబ్జాకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ అతనిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం తాసిల్దార్ చంద్రశేఖరకు స్థానికుల వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 60 ఏళ్లుగా ఆ స్థలంలో శవాలకు అంతక్రియలు నిర్వహించడం సమాధులు కట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు రోడ్డు పక్కన స్థలం కావడం ఇటీవల భూములకు రేట్లు పెరగడంతో పవన్ కుమార్ అనే వ్యక్తి ఈ భూమిని కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నాడని వారు పేర్కొన్నారు ఆ భూమి జోలికి రావద్దని అది స్మశాన వాటికకు స్థానికులు అందరు వినియోగించుకుంటున్నారని వారు పేర్కొన్నారు . అతనిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను పోలీసు యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమాలు స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష పత్రాల లీకేజీ మాఫియాకు వత్తాసు పలుకుతున్న ప్రధాని మోడీ



అక్షర విజేత, మోర్తాడ్ : కేంద్రంలోని మోడి ప్రభుత్వం నీట్ పరీక్ష పత్రాల లీకేజీ మాఫియాకు వత్తాసు పలుకుతుందని పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ అన్నారు. నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆందోళనల కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నయని అన్నారు. దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్ష లీకేజీ ద్వారా నష్టపోయారని, దేశం అంతటా నీట్ పరీక్షను రద్దు చేయాలంటూ దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదని ఆయన ఆరోపించారు. కేంద్రమంత్రి సైతం రెండు ప్రాంతాల్లోనే నీట్ పరీక్ష లీక్ అయిందని తెలియజేయడం కేంద్రమంత్రి అలా పేర్కొనడం విడ్డూరమని పిడిఎస్యు నాయకులు అన్నారు. ఆ రెండు చోట్ల ప్రాంతాల్లోనే నీట్ పరీక్ష పై విచారణ జరిపిస్తామని కేంద్రమంత్రి తెలియజేయడం సిగ్గుచేటు అన్నారు. సాక్షాత్తు ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా పేపర్ లీక్ అయిందని చెప్పిన కూడ,ప్రభుత్వం ఇంకా పరీక్షను రద్దు చేయకపోవడం ఏంటని విద్యార్థుల తరఫున పిడిఎఫ్ నాయకులు ప్రశ్నించారు. ఇది ఎవరి స్వార్థాల ప్రయోజనాల కోసం, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారు అని వారు ప్రశ్నించారు. లీకేజీ మాఫియా కు మోడీ ప్రభుత్వం తోత్తుల వ్యవహరిచటం సిగ్గుచేటని అని ఆరోపించారు. ఈ ఘటన పైన మోడీ ఇప్పటివరకు ఎందుకు స్పందించడం లేదని, కేంద్రమంత్రి నీట్ పరీక్ష లీకేజీ వ్యవహారం కుబాధ్యత వహిస్తూ వెంటనేరాజీనామా చేయాలని పిడిఎస్యు నాయకులు డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీ కి బాధ్యత వహించకపోగా, నీట్ పరీక్ష లీకేజీలా పై లేనిపోని కథలు అల్లుతూ, విద్యార్థులతోపాటు వారి తల్లిదంద్రులతో చెలగాటమాడుతున్నారని వారు ఆరోపించారు. అదే విధంగా మోడీ ఎందుకు స్పందించడం లేదో చెప్పాలని, ప్రతిపక్షాలు పార్లమెంటులో చర్చ పెట్టాలన్న ఎందుకు చర్చ పెట్టడం లేదని దీని వెనుక అంతర్యం ఏంటని పి డి ఎస్ యు నాయకులు ప్రశ్నించారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజ్ వ్యవహారంపై ప్రధాని మోడీ, ఆయన అనుచర గలం, కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉంటే దేశవ్యాప్తంగా మరిన్ని ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.పార్లమెంటు లో చర్చ పెట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తు కారణమైన ఏ ఒక్కరిని కూడా విడిచిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ పునర వృత్తం కాకుండా చూడాలని వారు అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దుష్ట పెట్టుకుని, సంబంధిత మంత్రిని రాజీనామా చేయించి, నీట్ పరీక్షను రద్దుచేసి, తిరిగి నీటి పరీక్ష అమలు చేయాలని, లేకుంటే దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం కొనసాగిస్తామని వారు హెచ్చరించారఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఏరియా నాయకులు మహేష్, పిడిఎస్యు నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**జూలై 13న ఎన్ పి ఆర్డీ సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు జయప్రదం చెయాలి**

**దుబ్బాక లో కరపత్రం విడుదల చేసిన నాయకులు.**




అక్షర విజేత, దుబ్బాక
వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్డి ) జులై 13న సిద్దిపేట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ దుబ్బాకలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్ పి ఆర్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సాజీద్ మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 2.21శాతం మంది వికలాంగులు ఉన్నారని, ఘనంకల రిపోర్ట్ ప్రకారం 19 శాతం మంది చూపు, వినికిడి లోపం కలిగి ఉన్నారని, 8శాతం మంది బహుళ వైకాల్యం కలిగి ఉన్నారని అన్నారు. 76శాతం మంది గ్రామీణ ప్రాంతంలో,24శాతం మంది పట్టణ ప్రాంతంలో నివసిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రభుత్వయేతార సౌకర్యాలు వికలాంగులకు అందడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వికలాంగులు ఉంటే పెన్షన్స్ కేవలం 5.75లక్షల మందికే వస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను ప్రకటించి,ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు.వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవలని అన్నారు.తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని నిర్ణయం చేసిన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.పెండింగ్ లో ఉన్న వివాహ ప్రోత్సాహకం నిధులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు.సామూహిక ప్రాంతాలన్నీ అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసి 4 ఏండ్లు అవుతున్న ఎలాంటి పురోగతిలేదన్నారు. 2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమలు పర్యవేక్షణ కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కో ఆర్డినేషన్ కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.మానసిక, అంటీజం, హేమోఫిలియా, సికిల్ సెల్ కండరాల క్షినత వంటి వైఖల్యాలు కలిగిన వికలాంగుల సంక్షేమ%శీ% కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. జులై 13న జిల్లా మహాసభ %చీ=ణ% సిద్దిపేట జిల్లా 3వ మహాసభ జులై 13న సిద్దిపేట పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.మహాసభల్లో జిల్లాలోని వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి నర్సయ్య, నర్సింలు, రవి, రాజయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ : కమ్మర్ పల్లి మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన రంగుల భూమేష్ గౌడ్ గత కొద్ది రోజుల క్రితం మృతి చెందడం, ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి, మృతి చెందిన రంగుల భూమేష్ గౌడ్ కుటుంబాన్ని పరమర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని కల్పించారు. మృతి చెందిన రంగుల భూమేష్ గౌడ్, కూతురు రంగుల నిషితకు ఢిల్లీలోని బిట్స్ పిలాని లో బీఎస్సీ సీటు సాధించిందని తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తన వంతు 30 వేల ఆర్థిక సాయం ఉన్నత చదువులకు అందిస్తానని పేర్కొనడం జరిగిందని, అందులో బాగంగానే ఆర్థిక సహాయం అందించారు. గతంలో ఇచ్చిన మాట మేరకు మంగళవారం రోజున రంగుల భూమేష్ గౌడ్, కూతురు రంగుల నిషిత, వారి కుటుంబ సభ్యులకు ఉప్పులూరు గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఇచ్చిన మాట మేరకు 30 వేల ఆర్థిక సహాయంను ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా అందజేసారు. రంగుల భూమేష్ కుటుంబ సభ్యులు సైతం ఆర్థిక సాయం అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల ,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కళాబృందం ఆద్వర్యంలో ప్రభుత్వ నియమ నిబంధనలపై అవగాహన



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని కే.జీ.బీ.వీ. విద్యాలయంలో, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో నిజాంబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనర్ ఆదేశాలం మేరకు నిజాంబాద్ పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో వారి ఆటపాటలతో, నాటికలతో విద్యార్థిని ,విద్యార్థులకు ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నియమ నిబంధనలను మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివరించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల ఎస్సై జి.అనిల్ కుమార్, పోలీస్ కళాబృందం సభ్యులు మాట్లాడుతూ యువత గంజాయి మాదక దవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలను మాదక దవ్యాలను, సేవించి తమ కుటుంబాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ బరువు కాదు బాధ్యత అని గుర్తించాలని వారు తెలిపారు. జీవించు, జీవించనీవ్వు అంటూ పేర్కొన్నారు. ప్రభుత్వం విధించినరోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, లేనియెడల జరిమానాలతో పాటు, కఠినమైన కేసులు నమోదు చేయవలసి వస్తుందని, కేసులకు గురికావద్దని వారు సూచించారు. యువతి లకు, కాలేజీ విద్యార్థినిలకు, మహిళల భద్రతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సి. టీంలు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఎవరైనా పోకిరీలు,యువతుల, విద్యార్థినిల, మహిళల వేధిస్తే సి. టీం రక్షణ కల్పిస్తుందన్నారు. యువతులను, మహిళలను, ఎవరైనా వేధించడం, వెంట పడడం పనులు చేసే పోకిరిల బెడద నుండి రక్షణకై, షీ. టీం టీం సెల్ నెంబర్ 8712659795 కు లేదా 100కు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులు విచ్చేసి రక్షణ కల్పిస్తారని వారు తెలిపారు. మొబైల్ ఫోన్లు దొంగిలించి పోగొట్టుకున్న వారు పోలీస్ స్టేషన్ లో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో గాని మూలనమ్మకాలు నమ్మవద్దని, మంత్ర తంత్రాలు బూటకమని పోలీసులు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సీ.సీ .కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దొంగతనాలను నివారించవచ్చని వారన్నారు. ఆన్లైన్ మోసాలు ఇటీవల పెరిగిపోయాయని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు, ఒకవేళ ఆన్లైన్ మోసాలకు గురైన వారు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయాలని వారు కోరారు. గల్ఫ్ దేశాలకు వెళుతున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. నిరుద్యోగులు నాకు ఏజెంట్ల మాయ మాటలు నమ్మి, వారు చెప్పిన ఆశలు, అత్యాశలకు, గల్ఫ్ వెళ్లేవారు మోసంకు గురు కావద్దని ఎస్సై పేర్కొన్నారు. పోలీస్ కళాబృందం సభ్యులు సమాజంలో జరుగుతున్న నేరాలు చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అందరూ శాంతియుతంగా అన్నదమ్ముల్లాగా కలిసి ఉండాలని మోర్తాడ్ మండల ఎస్సై జి. అనిల్ కుమార్, నిజాంబాద్ పోలీస్ కళాబృందం సభ్యులు కోరారు.

## వేల్పూర్ లో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం లోని వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రాల, దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా దివంగత నేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రివైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాల లువేసి మండల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, నరేందర్, రమణ,పడకంటి గంగయ్య, ఆర్మూర్ మోహన్, మండల, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు నాలుగు కార్పొరేషన్ చైర్మన్ పదవులు



అక్షర విజేత, మోర్తాడ్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నామినేట్ పదవులు ఎప్పుడేప్పుడ అని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ లో పేరున్న నాయకులకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లాకు నాల్గు కార్పొరేషన్ పదవులను కట్టబేట్టారు. తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్ర కేసాన్ ఖేత్ అధ్యక్షుడిగా ఉన్న అన్వేష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే కాసుల బాల్ రాజ్, రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ గా డిసిసి అధ్యక్షుడిగా ఉన్న మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ కు నామినేట్ పదవులు దక్కయి. కాగా ఈరవత్రి అనిల్, అన్వేశ్ రెడ్డి లు సోమవారం బాధ్యతలు చెపట్టారు. నలుగురు నాయకులకు కార్పొరేషన్ పదవులు అందించిన సీఎం రేవంత్ రెడ్డికి జిల్లాకు చెందిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులుగా క్యాబినెట్ హోదా పొందిన కామారెడ్డి షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ బాధ్యతలు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ పదవులు రావడంతో మోర్తాడ్, కమ్మర్ పల్లి, ఏర్గట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, సుంకేట్ రవి, సోమ దేవా రెడ్డి, సీనియర్ నాయకులు శివనోళ్ల శివకుమార్, తాళ్లరాంపూర్, తడపాకల్ మాజీ ఎంపీటీసీ ఆడేప్ గంగాధర్, మాజీ ఎంపీపీ గిర్, గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిర్మాజీ గోపి, పలువురు, మండల, గ్రామ, కాంగ్రెస్ నాయకులు కార్పొరేషన్ పదవులు పొందిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బరకత్ గూడెం లో ఘనంగా శీతల పండగ



అక్షర విజేత మునగాల

ఈరోజు బరకత్ గూడెం గ్రామ ఆవసైన శ్రీనివాస్ నగర్ తండా వాసులు శీతల పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సుఖశాంతుల వర్ధిల్లాలని మరియు తెలంగాణ ప్రజలు ఆయు ఆరోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని తండావాసులు బంజారా ఆరాధ్య దైవం అయిన శీతల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో తండా మహిళలు మరియు తండా ప్రజలు తెలంగాణ ప్రజలు ఆయు ఆరోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని తండావాసులు బంజారా ఆరాధ్య దైవం అయిన శీతల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో తండా మహిళలు ఆయు ఆరోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని తండావాసులు బంజారా ఆరాధ్య దైవం అయిన శీతల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో తండా మహిళలు మరియు తండా ప్రజలుమరియు తండా పెద్దలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు

# ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చెయ్యాలి

## -దళిత ఎస్సై మృతికి కారకులైన పోలీసులను శిక్షించాలి

అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్రంలో దళితులపై రోజురోజుకు ఆగడాలు పెరగడమే కాకుండా, ఉద్యోగులపై సైతం కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అరాచకాలు, ఆగడాలు పెరిగిపోతున్నాయని, అందుకు నిదర్శనం శ్రీరాములు శ్రీనివాస్ ఎస్.ఐ ఆత్మహత్య నిదర్శనంగా నిలిచిందని దళిత సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ 30న, మహబూబా బాదులో ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా, వెంటనే యశోద ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయినప్పటికీ శ్రీరాముల శ్రీనివాస్ ఎస్సై రాత్రి 12:30 కు మృతి చెందడం జరిగిందన్నారు. దళితుడైన ఎస్సై కావడం వల్ల ఆయన మృతికి కారకులైన అగ్రకులాల అహంకారి సి.ఐ. జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ సన్యాసినాయుడు, సుభాని శేఖర్, శివ నాగరాజ్ కారణమంటూ మృతి చెందిన ఎస్సై భార్యామణి ఉన్నత అధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారణమైన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ , కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టి, ఇలాంటి పోలీస్ అధికారులను, పోలీసులను విధుల నుండి వెంటనే



తొలగించాలని నిజామాబాద్ జిల్లా, మోర్తాడ్ అంబేద్కర్ చైతన్య యోజన సంఘం అధ్యక్షులు సృజన్, తో పాటు, కార్యవర్గ సభ్యులు,అంబేద్కర్ చైతన్య యువజన సంఘాల నాయకులు, సభ్యులు మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ఎస్సై మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత ఎస్సై కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా, ఎస్సై భార్యకు గ్రూప్ టూ లో ప్రభుత్వ ఉద్యోగం, ఐదు ఎకరాల భూమితో పాటు, రాజు గృహం ప్రకటించి అందించాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ చైతన్య యువజన సంఘాల, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన లుప్రభుత్వం స్పందించే వరకు ఉధృతం చేస్తామని అంబేద్కర్ చైతన్య యువజన సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. దళిత ఉద్యోగులపై ఇంకెన్నాళ్లు ఈ అరాచకాలు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వ రావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ జూన్ 30న మహబూబాబాద్ లో ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్యత్నం చేసుకోగా యశోద ఆసుపత్రిలో మృతి చెందడం జరిగిందన్నారు. మృతికి కారకులైన అగ్రకుల అహంకారి సిఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ సన్యాసినాయుడు సుభాని శేఖర్ శివనాగరాజ్ కారణమని తన భార్య ఫిర్యాదు మేరకు ఎస్సి, ఎస్టి కేసు నమోదు చేసిన పోలీస్ ఉన్నతాధికారులు వీరిపై కఠిన చర్య తీసుకుని విధుల నుంచి తొలగించాలని, లేని ఎడల రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని జిల్లా, నిజామాబాద్ మోర్తాడ్ అంబేద్కర్ చైతన్య యూవజన సంఘం అధ్యక్షుడు ముద్దం సృజన్ వారి కార్యవర్గం మాట్లాడుతూ ఎస్సై మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఎస్సై భార్యకు గ్రూప్ 2 ప్రభుత్వం ఉద్యోగం, ఐదు ఎకరాల భూమితో పాటు రాజీవ్ గృహం ప్రకటించి అందించాలని డిమాండ్ చేశారు.

# ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధికి కట్టుబడి ఉంటాం...

### రాష్ట్రానికి ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించింది....

### కేంద్ర సహాయ మంత్రి బిజెపి వర్మ...

అక్షరవిజేత,భీమవరం : కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్ళించిం దని, నిధులను దుర్వినియోగం చేసిందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ విమర్శించారు. భీమవరం బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందని, స్వల్ప సమయంలో కొన్ని విషయాలపై అవగాహన చేసుకున్నానని, కేంద్ర మంత్రులను ఇతర అధికారులను రాష్ట్ర అభివృద్ధిపై కలిసి చర్చించడం జరిగిందని, ఆంధ్ర రాష్ట్రానికి అందరూ సహకరిస్తున్నారని అన్నారు. గతంలో జరిగిన తప్పిదాలను వివరించారని, ఇచ్చిన నిధుల అరా తీసిన వివరాలు తెలియడం లేదన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం మళ్లింపు చేశారని, నిబంధనల ప్రకారం నిధులను ఖర్చులు చేయాలని అటువంటి ఏమి



లేకుండా నిధులు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ఐదేళ్లు కాకుండా ఈ నాలుగేళ్లలోనే అభివృద్ధి కార్యక్రమాలన పూర్తి చేస్తామని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ అన్నారు. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్ట్ లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరడం జరిగిందని, ప్రత్యేక హోదా, పోలవరం, స్టీల్ ప్లాంట్ తదితర విషయాలపై కేంద్ర పెద్దలతో మాట్లాడటం జరుగుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని మోది కట్టుబడి ఉన్నారని, అదే విధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, పేరిచర్ల సుభాష్, కాగిత సురేంద్ర, జుత్తిగ నాగరాజు, కోమటి రవికుమార్, కోట రాంబాబు, పీవీ రాఘవులు, అల్లూరి సాయి దుర్గరాజు, కొవ్వూరి వెంకట రెడ్డి, రావూరి సుధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్



అక్షరవిజేత,చొప్పదండి:

ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినహామీలను నెరవేర్చాలని కోరుతూ, చొప్పదండి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జక్కని నరేందర్ కు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండల సిఐటియు నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకంలో 2500 ఇవ్వాలని, నిరుద్యోగ భృతి 3116 రూపాయలు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు పి. కొమురయ్య, ఎం. కనకయ్య, జి. కుమార్ హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు.


## తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంచార్జీ. అచ్చునూరి కిషన్

అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలోని %వీ.=%. ఫంక్షన్ హాల్'లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యురాలు డాక్టర్ సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ఈ జన్మదిన వేడుకల్లో తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్, టీమ్ సభ్యులు కలిసి మంత్రి సీతక్క'ను శాలువా తో సన్మానించి, పూల బొకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు బొల్లె రమేష్, ముత్తేబోయిన ప్రసాద్, విజయ్, రాకేష్, శ్రీను, అశోక్, తదితరులు పాల్గొన్నారు.




## స్వయం సహాయక గ్రూప్ మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు



అక్షర విజేత, మోర్తాడ్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్వయం సహాయక గ్రూప్ మహిళలకు జీవనోపాధితోపాటు ఉన్నత స్థాయికి ఎదిగేలా పథకాలు అమలు చేసి అందిస్తానని ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, స్వయం సహాయక గ్రూప్ మహిళలకు వరాల జల్లు కురిపించారని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘ గ్రూపు మహిళలకు మహిళ శక్తి పథకం కింద, వాడి పశువులు, దేశవాళీ కోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తులు, సంచార చేపల విక్రయ కేంద్రాలను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. స్వయం సహాయక గ్రూప్ మహిళల అభివృద్ధికై సీఎం ఇచ్చిన మాట మేరకు స్త్రీనిధి కిందమహిళల వాటి నిర్వహణకై బ్యాంకుల ద్వారా, స్త్రీనిధి ద్వారా, మహిళ సమాఖ్య ద్వారా రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందించనుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా మన నిజాంబాద్ జిల్లాలో జిల్లాల వారీగా మహిళా సంఘాల్లో అర్హులైన వారిని ఎంపిక చేయాలని సీ.ఎం. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ సైతం జిల్లాకలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. త్వరలోనే స్వయం సహాయక గ్రూపు మహిళలకు మహిళా శక్తి పథకం ద్వారా అమలు చేసిన ప్రతి ఒక పథకాన్ని త్వరలోనే అమలు చేసి అందిస్తారని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ : ఇటివల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు లోలపు రమేష్ ఆద్వర్యంలో తహసీల్దార్ ఎం.డి యూసుఫ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, ప్రతి పంటలకు 500 రూపాయల బోనస్, కౌలు రైతులకు సైతం ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఆరు నెలలు గడిచిపోయినప్పటికీ ఇప్పటివరకు రైతులకు అందించిన దాఖలు లేవని ఆయన విమర్శించారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు అవుతున్న ఇప్పటివరకు రైతుబంధు గానీ, రైతు రుణమాఫీ గాని, రైతులు యాసంగిలో పండించిన గత పంటలకు బోనస్ రైతులకుఇవ్వలేదని ఆయన ఆరోపించారు. రైతుల సంక్షేమం పట్ల సీ.ఎం. రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి అందించాలన్నారు. రైతు కూలీలకు, కౌలురైతులకు సైతం పథకాలను అందిస్తామని చెప్పి అందించడం లేదన్నారు. వారికి సైతం పథకాలను అందించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి రంజిత్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాయకుడి గంగారెడ్డి, లోలపు సంజీవ్, అయిన్ల లింగారెడ్డి, దాసరి లింబాద్రి, జక్కు భూమేశ్వర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి రవీందర్ రావు



అక్షర విజేత ,ఖానాపురం

ఖానాపూర్ మండల్ అశోక్ నగర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు హాజరై మొక్కలు నాటారు రవీందర్ రావు మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి వృక్షాలని మొక్కలు నాటుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు పర్యావరణ సమతుల్యం చేయడంలో మొక్కలు కీలకపాత్ర అని అన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా స్కూల్ ఎస్ ఓ మేనక , అధ్యాపక బృందం, విద్యార్థినీలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్జి శ్రీనివాస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి మోహన్ అచ్యుత్ సెల్ అధ్యక్షుడు జాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

## మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పర్వతగిరి జడ్పీటిసి బానోత్ సింగ్ లాల్



అక్షరవిజేత,ములుగు : లంబాడా లైవ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ న్యూస్/మంత్రి సీతక్క జన్మదిన సందర్భంగా మంత్రి సీతక్కను ములుగు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు పూల మొక్కలతో శాలువాతో స్వీట్ బాక్స్ లతో మంత్రి సీతక్కను జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పర్వతగిరి జడ్పీటిసి బానోత్ సింగ్ లాల్ లంబాడి లైవ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ ట్రావెల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న లంబాడా లైవ్ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ భూక్య మోహన్ తదితరులు పాల్గొని మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## కాలానుగుణ వ్యాధులనుండి రక్షణ పొందేందుకు విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాలు

### యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మున్సిపల్ అధికారులకు ఆదేశాలు...



లిఅక్షరవిజేత,భీమవరం:

మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో సమావేశమై ఆయాశాఖలలో జరుగుచున్న కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ జిల్లా అంతటా కంటికి కనిపించేంత స్పష్టంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాకాలం సీజన్లో డయేరియా, డెంగ్యూ, జ్వరాలు తదితర వ్యాధులు అపరిశుభ్రత, నీటి కలుషితం కారణంగా ప్రభలుతా యన్నారు. ఎక్కడ చెత్త కుప్పలు, తాగునీటి పైప్ లైన్ లు లీకేజీలు లేకుండా చూడాలన్నారు. వీధుల్లో, షాపులు ముందు, డ్రైనేజీల్లో చెత్త వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే చెత్త వేసేల ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. తడి, పొడి చెత్తలను వేరువేరుగా ఉంచి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉదయం కనీసం రెండు గంటలు క్షేత్రస్థాయిలో పర్యటించి శానిటరీ పనులను క్షుణ్ణంగా పర్యవేక్షించాలన్నారు. డ్రైన్స్ లో డీసిల్టింగ్ పనులను వెంటనే చేపట్టాలన్నారు. తొలుత మున్సిపాలిటీలు వారీగా చేస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలపై ఆయా మున్సిపల్ కమిషనర్లు జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ సిహెచ్ నరసింహ రాజు, పబ్లిక్ హెల్త్ ఎస్.ఇ ఏ.సుధాకర్, భీమవరం మున్సిపల్ కమిషనర్ శ్యామల, ఈఈ త్రినాధరావు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి విజయ్, మున్సిపల్ కమిషనర్లు, సహాయ మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ ఈఈలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీ విద్యాలయం తనిఖీ చేసిన అధికారిని. భూలక్ష్మి



అక్షర విజేత ఎర్రుపాలెం: ఎర్రుపాలెం మండల కేంద్రమైన కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని మంగళవారం బాలికల సంరక్షణ అభివృద్ధి అధికారిని భూలక్ష్మి సందర్శించి దస్త్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అన్ని సక్రమంగా అందుతున్నాయని ప్రశ్నించారు రాష్ట్ర ప్రభుత్వం అందించినటు వంటి ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్ అందరికీ సరిపడా అందినవా లేదా అని ఎస్ఓ సరితాను అడిగి తెలుసుకున్నారు.రానివారికి మరల అందజేస్తామన్నారు. పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించి గుత్తేదారును త్వరతగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని సరిత ఉపాధ్యానీయులు కృష్ణవేణి, నాగమణి,కవిత రమాదేవి, జయంతి,లిడియా, సిబ్బంది విద్యార్థునులు పాల్గొన్నారు

## రెండవ రోజు కొనసాగిన నూతన నేర న్యాయ చట్టాల అభిప్రాయ సేకరణ






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన నేర న్యాయ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య ఆధీనియం అను చట్టాల అమలు తీరును పరిశీలించుట కొరకు మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ వారు (బి.పి.ఆర్.డి) బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ మరియు (ఎన్.సి.ఆర్.బి) నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో, (సి.డి.టి.ఐ) సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ మరియు ఐబి ఇంటిలిజెన్స్ బ్యూరోల ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి సి డి టి ఐ హైదరాబాద్ డైరెక్టర్ శ్రీ రాజశేఖరన్, ఐపిఎస్., డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గారి ఆధ్వర్యంలో మంగళవారం నిజామాబాద్ కమిషనరేట్ కు విచ్చేసి వివిధ శాఖల అధికారులతో చర్చించి అభిప్రాయాలను సేకరించారు. ముందుగా సిడిటిఐ డైరెక్టర్ రాజశేఖరన్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ గారితో కలిసి ఏసిపి లు, సిఐ లు, ఎస్ఐ లు, ఎస్.హెచ్.ఓ లతో పాటుగా ఐటి కోర్ సిబ్బంది, పోలీసు స్టేషన్ రైటర్స్ తో, పోలీస్ కమిషనరేట్ కమాండ్ కంట్రోల్ యందు నూతన నేర న్యాయ చట్టాల అమలు తీరుపై చర్చించారు. కొత్త నేర న్యాయ చట్టాల అమలు లోఎదురుకొంటున్న సమస్యలగురించి సిబ్బందికి గల సందేహాలను నిర్విప్తము చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ నుంచి వచ్చిన కుర్ర శ్రీనివాస్, రాజేష్ కుమార్ ఝ, సూరేపల్లి శ్రీనివాస్, వారి సిబ్బందితోపాటుగా నిజామాబాద్ అదనపు డిసిపి (అడ్మిన్) కోటేశ్వర్ రావ్, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, బస్వా రెడ్డి, సైబర్ క్రైమ్ ఏసిపి వెంకటేశ్వరరావు , సిసిఆర్బి ఏసిపి రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నారాయణ, జిల్లాలోని వివిధ ఇన్స్పెక్టర్లు , ఎస్సైలు, రైటర్లు, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి వేడి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామం లో నుంచి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఏల్కూరు చక్రం రెడ్డి పెద్దపల్లి అజయ్ గోపాల్ మునెప్ప రవి నాగన్న తిరుమల్ రమేష్ తదితరులును ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి వాళ్లను బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారుజోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామం లో నుంచి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఏల్కూరు చక్రం రెడ్డి పెద్దపల్లి అజయ్ గోపాల్ మునెప్ప రవి నాగన్న తిరుమల్ రమేష్ తదితరులును ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పి వాళ్లను బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు






అక్షర విజేత NEWS

విజేత

బుధవారం జూలై 10,2024

హైదరాబాద్


## అంజన్న హుండీ లెక్కింపు



అక్షర విజేత మల్యాల కొండగట్టు

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు దేవస్థానం యొక్క హుండీలు 12వ తేదీ శు క్రవారం రోజు లెక్కింపు చేస్తామని ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ప్రకటనలో తెలిపారు.

## 11 గ్రామాల రాకపోకలు బంద్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

కొమురం భీం జిల్లా కెరమెరి మండలం అవు(ట్రాంపూర్ వెళ్లే మార్గం మధ్యలో ఉన్న కల్వర్టు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొట్టుకుపోవడంతో 11 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి రాంపూర్ ఖైరి, ఇంద్రనగర్ నీముగూడ అగర్వాడ నాగులగొండి ఉమ్రి దేవుడుపల్లి నిషాని నాయకపుగూడ కోలాంపూర్కు రాకపోకలు నిలిచిపోవడంతో వాగు దాటేందుకు గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం వెంటనే బ్రి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు

## సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా చర్యలు... డాక్టర్ శ్రీశైలం..



మునగాల అక్షర విజేత

... గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రపరచుకోవాలని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీశైలం అన్నారు. మంగళవారం వైద్య సిబ్బందితో మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. దగ్గు జలుబు సోకిన ఉన్న వారిని గుర్తించి టాబ్లెట్లు పంపిణీ చేశారు. ఇంటి ఆవరణలో నిల్వ ఉన్న వర్షపు నీళ్లను ఆరు బయటికి వెళ్లే విధంగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడువాయి పల్లె దవాఖాన డాక్టర్ వైష్ణవి. పి హెచ్ ఎన్ శారద. ఏఎన్ఎం సుచరిత. ఆశా వర్కర్లు కలమ్మ తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెలుతున్న ఉపాధ్యాయులను సన్మానించిన - ఉపాధ్యాయులు, విద్యార్థులు



అక్షర విజేత ధరూర్:

ధరూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు పరుమాల రేవతి, ఉపాధ్యాయురాలు నీలవతి బదిలీపై వేరే పాఠశాలకు వెలుతున్న సందర్భంగా ఇతర పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు శాలువా, పూలమాలలతో సన్మానించారు... అనంతరం వారు మాట్లాడు ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయ బృందం పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ, ఎంతో మంచి విషయాలను తెలిపి,పాఠశాలకు రాని పక్షంలో కుడా మా తల్లిదండ్రులకు,మాకు అవగాహన కల్పించి, విద్యాబుద్ధులు నేర్పిన సేవలు అందించారని విద్యార్థులన్నారు.... ఉపాధ్యాయులు జ్యోష్ణ,ప్రతాప్ రెడ్డి, కిషోర్ చంద్ర,దేవేందర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరోజమ్మ,విద్యార్థులు తదితరులు ఉన్నారు

# జర్నలిస్టు వృత్తి పవిత్రమైనది

**-జర్నలిస్టులు మానవతా విలువలు పెంపొందించుకోవాలి.**

**-జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరు**

**-టియుడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

జర్నలిస్టు వృత్తి పవిత్రమైనదనీ నిబద్ధతతో పనిచేసి జర్నలిస్టులు మానవతా విలువలు పెంపొందించుకోవాలనీ తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు యూనియన్(టీయూడబ్ల్యూజె) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. టీయూడబ్ల్యూజె(ఐ జెయూ) వనపర్తి జిల్లా, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరావు అధ్యక్షతన వనపర్తి పట్టణంలోని తరుని ఫంక్షన్ హాల్ లో నూతనంగా రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికైన మధు గౌడ్ కు అభినందన సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహిత మధు గౌడ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు మానవీయ కోణంలో వార్తలు రాస్తే తగిన గుర్తింపు వస్తుందన్నారు.తొలిసారిగా వనపర్తి జిల్లాకు రాష్ట్ర పదవి దక్కిందని ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా జర్నలిస్టులకు సేవలందిస్తూనే ఉంటానని అన్నారు. తాను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక అయ్యేందుకు సహకరించిన యూనియన్ రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ, రామ్ నారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.

తాను ఉమ్మడి జిల్లా బాధ్యులుగా ఉన్నప్పటికీ మొదటి ప్రాధాన్యత వనపర్తి జిల్లాకు ఉంటుందని అన్నారు.జర్నలిస్టుల సమస్యలతో పాటు వారికి ఏ విధమైన సమస్య ఉన్న సంఘం పరంగా పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సహకారంతో తాను ఈ స్థాయికి ఎదిగానని ఎంత ఎదిగిన జర్నలిస్టుల సమస్యల విషయంలో రాజీ లేని పోరాటం చేస్తూనే ఉంటానని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల మౌలిక సదుపాయాల కల్పన కోసం తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. వనపర్తి జర్నలిస్టుల సంఘటిత శక్తి తన పదవి అని, జర్నలిస్టులు సంకిచిత భావాన్ని వీడి పని చేయాలని అన్నారు. పొగడ్తలు విమర్శలు రెండును స్వీకరించే తత్వం తనదని ఎదుటి వ్యక్తి ఎంత విమర్శించిన నవ్వుతూ స్వీకరించి విమర్శలను మర్చిపోతూ వారితో సఖ్యత ఉండడమే తన బలమని చెప్పారు.

త్వరలో ప్రెస్ అకాడమీ నుంచి జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించే జీవో రాబోతుందని ఆ పనులు వేగవంతం అవుతున్నాయనీ అన్నారు. జర్నలిస్టుల వైద్య సదుపాయం ఇళ్ల స్థలాలు తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కారం చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా ఎన్నికైన రమేష్ ను సన్మానించారు. సభ ప్రారంభానికి ముందు ఈనాడు, ఈటీవీ వ్యవస్థాపకులు స్వర్గీయ రామోజీరావుకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి శ్యామ్, వనపర్తి జిల్లా కార్యదర్శి మాధవ్, జాతీయ కౌన్సిల్ సభ్యుడుప్రశాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రమేష్, సీనియర్ పాత్రికేయులు ఉషన్న, పొర్ణరెడ్డి, బి.రాజు, ఖలీల్ ఎల్ల గౌడ్, సాహితీ కళావేదిక కన్వీనర్ పలుస శంకర్ గౌడ్, గంధం నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మహిళా కన్వీనర్ ధనలక్ష్మి వాల్మీకి సంఘం నాయకులు రాములు, పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, ధ్యారపోగు మన్యం, జర్నలిస్ట్ నాయకులు భాస్కర్, దినేష్, కుమార్, విజయ్, నా కొండ,జిల్లా ఉర్దూ పత్రికలు, మహ్మద్ కమల్,ఎండి షఫీ,ఎండి షీరాజ్,నశిరోద్దీన్, ఎం ఏ సలాం, అబ్దుల్ వహిద్ గోపాల్ జిల్లా ఫోటో జర్నలిస్టులు ఎస్.వి రమేష్, రాము, యాదిరెడ్డి ,శ్రీకాంత్వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# నా గెలుపును ఎవ్వరు ఆపలేక పోయారు:డికె.అరుణ

## దొంగలు దొంగలు ఒకటయ్యి నడిగడ్డ ప్రాంతాన్ని దోచుకోవాలని చూస్తున్నారు.

అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో

కుర్చీల కోసమే రాజకీయాల్లో కి వచ్చారు.. బి అర్ ఎస్ వాళ్లంతా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎన్నికల స్టంట్ లో భాగంగా మెడికల్ కాలేజ్ గద్వాలలో అదరబాధరుగా మెడికల్ కాలేజీ ఓపెన్ చేశారు కానీ ఎంసీఐ నుండి ఎలాంటి అనుమతులు పొందలేదు.మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ గా గెలుపొంది తొలిసారి సొంత గడ్డ పై గద్వాల లో అడుగు పెట్టిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్న డికె. అరుణ ముందుగా జమ్మి చెడు జమ్ములమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం 2000 వేల భారీ బైకు లతో జమ్ములమ్మ అమ్మవారి ని దర్శించుకుని ర్యాలీ జిక్ గా బయలు దేరి రాజీవ్ మార్గ్ ,వైఎస్సార్ చౌక్, చేపల మార్కెట్ ,క్రిష్ణ రెడ్డిబంగ్లా ,రాజవీధి,పాత బస్టాండ్, క్రిష్ణ వేణి చౌక్ మీదుగా భారీ ర్యాలీ లో పాల్గొన్న డికె.అరుణ అనంతరం గద్వాల పట్టణంలోని ఎస్ వి ఈవెంట్ హాల్ లో విజయోత్సవ సభ మహబూబ్నగర్ ఎంపీ డికె. అరుణ పాల్గొని మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్ కు భారీ మెజార్టీ ఇచ్చినందకు కార్యకర్తలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు.గద్వాల్ నియోజకవర్గం లో జరుగుతున్న రాజకీయ పరిణామాలు మనం చూస్తున్నాము.బీఆర్ఎస్ లో జెడ్పీచైర్ పర్సన్ సరిత ను ఓడగొట్టిందన శపథాలు చేసి పాలమూరులో నన్ను ఓడగొట్టడానికి ఊరూరా తిరిగి ప్రచారం చేసిన పాలమూరు ప్రజలకు డికె అరుణమ్మ గురించి తెలుసు కాబట్టి పాలమూరు ప్రజలు ఆదరించారన్నారు.ఆమె ఈ ప్రాంతావాసులు కాదు,రాజకీయాలు అసలే తెలవని రాజకీయాలు చేస్తే ఇట్లే ఉంటుందన్నారు.నేను ఈ ప్రాంతం కోసం 20 సంవత్సరా లు అహర్నిశలు కష్టపడి పనిచేశానని జిల్లా అభివృద్ధి కోసం పనిచేశానని వాళ్ళు కేవలం కుర్చీల కోసమే రాజకీయం చేస్తున్నారని అన్నారు..బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో గద్వాలలో ఏమి అభివృద్ధి జరిగిందని ,బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల ఏమి చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాడని విమర్శించారు.అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల కోసం పనిచేయాలని గత ప్రభుత్వం 10 సంవత్సరాలైనా ఇండ్లు ఇవ్వలేదని, ఇళ్ల పట్టాలు ఇవ్వలేదని రేషన్ కార్డులు ఇవ్వలేదని, నెట్టెంపాడు మిగిలిన పనులు పూర్తి చేయలేదని ఇప్పటికైనా పూర్తి చేసి నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేయాలని అన్నారు.



# కొత్త చట్టాలపై లాయర్ల దీక్షకు ప్రజా సంఘాల సంఘీభావం

## ఖమ్మం కోర్ట్ ఎదుట 3 రోజులు గా నిరసన -

అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి అమలులో వచ్చే విధంగా తీసుకొచ్చిన నూతన చట్టాల ను నిరసిస్తూ ఖమ్మం కోర్టు ఎదుట లాయర్లు తలపెట్టిన నిరసన దీక్షకు మంగళవారం ప్రజా సంఘాలు సంఘీ భావం ప్రకటించాయి . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు మాట్లాడుతూ కొత్త చట్టాల రూపకల్పన సందర్భంగా పార్టీలు , ప్రజా సంఘాలు , మేధావులు , విద్యావంతులు , లాయర్లను సంప్రదించకుండా , చర్చించకుండా ఏకపక్షంగా చట్టాల అమలుకు పూనుకోవడం వల్ల తీవ్రమైన సంక్షోభం తో పాటు అమితమైన నష్టాలు జరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రజాస్వామిక దేశంలో ఏ చట్టమైన ప్రజాస్వామ్యక బద్ధంగా ప్రవేశపెట్టాలని అలా కాకుంటే ప్రజలకు తీవ్రమైన నష్టాలు జరుగుతాయని ఆరోపించారు . కేవలం తమ పార్టీ ఎదుగుదలకు తమ లబ్ధికి కేంద్ర ప్రభుత్వం లోని మధ్య జనతా పార్టీ భారతీయ జనతా పార్టీ చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు . గతంలో పోలీస్ కస్టడీ 15 రోజులు కాగా నేడు ఈ కొత్త చట్టాల వల్ల 60 నుండి 90 రోజుల వరకు కస్టడీని పొడిగించడం వలస చట్టం ను గుర్తుకు తెచ్చుతుందన్నారు . సత్వర న్యాయం కోసం మరింత నాణ్యమైన న్యాయం కోసమే ప్రవేశ పెట్టాము అనే ఈ చట్టాలతో న్యాయం కాకుండా అన్యాయమే జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు . ఈ చట్టాలను తాత్కాలికంగా వాయిదా వేసి , అందరితో చర్చించి , ఏకాభిప్రాయాన్ని సాధించి , అందరికీ ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దిన అనంతరమే చట్టాల అమలుకు శ్రీకారం చుట్టాలని సూచించారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల బాధ్యులు బానోతు బద్రు నాయక్ , ఇతర ప్రజాసంఘాల బాధ్యులు పుల్లూరు నాగయ్య , వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు .



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం జూలై 10,2024
హైదరాబాద్

# పంచాయతీల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలి.. జిల్లా కలెక్టర్...



లిఅక్షరవిజేతభీమవరం: మంగళవారం సాయంత్రం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీవోలు, ఇఓపిఆర్డీలు, పంచాయతి సెక్రటరీలతో పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ గ్రామాల్లో నూరు శాతం పారిశుద్ధ్య కార్యక్రమాలు ఖచ్చితంగా జరగాలన్నారు. చెత్త మేట వేసిన ప్రదేశాలను గుర్తించి జెసిబి లను ఉపయోగించి ట్రాక్టర్ల ద్వారా తరలించాలన్నారు. శానిటేషన్ లోపిస్తే ఆ ప్రాంతంలో డయోరియా, డెంగ్యూ, జ్వరాలు విజృంభిస్తాయని, ఇటువంటి పరిస్థితి రాకముందే నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా చేపట్టాలన్నారు. వర్షాలు కారణంగా కొబ్బరి బొండాలు, టైర్లు, కుండీలు తదితరాలలో నీళ్లు నిలవకుండా జాగ్రత్త పడాలన్నారు. డ్రైన్స్ లో నీటిపారుదలకు ఆటంకం లేని విధంగా డీసిల్టింగ్ చేయాలని, మట్టిని దూరంగా ఒక ప్రాంతంలో వేయాలన్నారు. వాటర్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా శుభ్రం చేయాలని, శుభ్రం చేసిన తేదీలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. వాటర్ ట్యాంకులపై మూతలు కచ్చితంగా ఏర్పాటు చేయాలని, అలా చేయకపోతే ఏదైనా పక్షులు, ఎలుకలు, ఉడతలు వంటివి నీటిలో చనిపోవడం వల్ల నీరు కలుషితమై డయోరియా ప్రభలతుందన్నారు. తక్కువ ఎత్తులో గుంటలో ఉండే పంపులను గుర్తించి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా అందించిన ఫాగింగ్ మిషన్ లు, తదితర పనిముట్లను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. త్రాగునీటి పైపులైన్ల లీకేజీలను వెంటనే అరికట్టాలని తెలిపారు. సరైన మోతాదులో తాగునీటిని క్లోరినేషన్ చేసిన పిదప మాత్రమే తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. గతంలో డయేరియా ప్రభలిన ప్రాంతాలను తెలుసుకొని ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో వంట చేసే పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని, గంజిని నేలపై కాకుండా ఒక గిన్నెలోనికి వంచి దూరంగా పారపోయా లన్నారు. చేపల చెరువుల నీటి కారణంగా త్రాగునీటి వనర్లు కలుషితం కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జన సమర్ధంగా ఉన్న ప్రాంతాలు, మార్కెట్ యార్డులు, చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రతి హేబిటేషన్, మండల స్థాయిలో పారిశుద్ధ్య పర్యవేక్షణకు సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రతిరోజు శానిటేషన్ పై ఆరా తీయాలి అన్నారు. ఎంపీడీవోలు, ఈవో పీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది ఒక టీం గా ఏర్పడి పారిశుద్ధ్యం పై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. పంచాయతీ స్థాయిలో పరిష్కరించాల్సిన చిన్న చిన్న సమస్యలు కూడా జిల్లా స్థాయి గ్రీవెన్స్ కు వస్తున్నాయని ఇటువంటి వాటిపై పంచాయతీ సెక్రటరీలు, ఈవోపీఆర్డిఓలు తగు శ్రద్ధ తీసుకొని న్యాయబద్ధంగా పరిష్కరించాలని సూచిం చారు.జూమ్ కన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి విక్టర్, ఇంచార్జ్ జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి వివి నాగేశ్వరరావు, భీమవరం డి ఎల్ డి వో అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు



లిఅక్షరవిజేత,భీమవరం: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ( %ూూుఖీ%) భీమవరం,మండల శాఖ ఆధ్వర్యంలో పలు పాఠశాలలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు జి ప్రకాశం మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకొచ్చిన 117 జీవో వల్ల ప్రాథమిక పాఠశాలలు బలహీన పడ్డాయని, దానికోసం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనేక ఉద్యమాలు చేసి, ఆ జీఓ ను రద్దు చేయమని కోరగా గత ప్రభుత్వం అలసత్వం వహించి ఆ జీఓ నురద్దు చేయలేదు. ఈ ప్రభుత్వం అయినా ఆ జీఓ ను రద్దుచేసి, ప్రాథమిక పాఠశాలను బతికించాలని కోరారు .అదేవిధంగా 12వ పిఆర్సి అమలకు ఆలస్యం అవుతున్నందున, ఈ లోగా మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమవరం మండల శాఖ అధ్యక్షులు ఐ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి పేతురు, కార్యవర్గ సభ్యులు ఏసేబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కుష్టువ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని డిఆర్ఓ జె.భాస్కరరావు అన్నారు.


లిఅక్షరవిజేత,భీమవరం: మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు డిఆర్ఓ జె.ఉదయ భాస్కర్ రావు వివిధ శాఖల అధికారులతో కుష్టు వ్యాధి నిర్మూలనపై సమన్వయకమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో కుష్టువ్యాధి వ్యాప్తి చెందడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా, ఈనెల 18 నుంచి ఆగస్టు 2 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని చాలావరకు అరికట్టవచ్చునని, వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించవచ్చునని సూచించారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఈ వ్యాధి కారణాలు, చికిత్స, నివారణా చర్యలను ప్రజలకు వివరించాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ పాఠశాలలో ప్రతీ విద్యార్థినీ తనిఖీ చేసి, స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే గుర్తించాలన్నారు. కుష్టువ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని, అలాగే ఈవ్యాధిని ఎండిటి చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చునని సూచించారు. జిల్లాలోని ప్రతీ ఇంటిలో సర్వే జరగాలని స్పష్టం చేశారు. జిల్లా ఆసుపత్రులు కూడా తమవద్దకు వచ్చే రోగుల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి, చికిత్స అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సర్వే కోసం ఇంటివద్దకు వచ్చే ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి ప్రజలు పూర్తిగా సహకరించాలని, తమ దేహంపై స్పర్శలేని మచ్చలు, వ్యాధి ఇతర లక్షణాలు ఏమైనా ఉంటే వివరాలను వారికి తెలియజేసి, కుష్టురహిత జిల్లాగా మార్చేందుకు తమవంతు సహకారం అందించాలని డిఆర్ఓ కోరారు.చివరిగా కుష్టు వ్యాధి సమాచార గోడ ప్రతులను డిఆర్ఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

కుష్టువ్యాధి లక్షణాలు ఇవే :
- చర్మంపై స్పర్శ, నొప్పి, దురద లేని మచ్చలు
- చర్మంపై ఎర్రని లేదా రాగిరంగు మచ్చలు
- చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడిపెలు
- కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం
- కనుబొమలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం
- నొప్పిగా ఉన్న నరములు
- చేతులు, పాదాలు, నరాల్లో తిమ్మిర్లు
- అరిచేతులు, పాదాలు స్పర్శ లేకపోవడం, పొడిబారిపోవడం
- చేతులు, పాదాల్లో నొప్పి తెలియని గాయాలు, పుండ్లు
- చేతివేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం
- చల్లని, వేడి వస్తువులను గుర్తించలేకపోవడం
- చేతులనుంచి వస్తువులు జారిపోవడం
- మణికట్టు లేదా మడమను పైకి లేపలేకపోవడం
- కాళ్లనుండి చెప్పులు జారిపోవడం

ఈ సమన్వయ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డి. ఉమామహేశ్వరరావు, జిల్లా సహాయ వైద్యాధికారి బి.భాను నాయక్, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె. శోభారాణి, డి పి ఎమ్ ఓ సిహెచ్ ధనలక్ష్మి, టి హెచ్ వరల్డ్ ఎం ఓ ఎ.భరత్, డి ఎన్ టి ఎన్ ఓ లు కె.వి. శ్రీనివాసరావు, సిహెచ్ త్రిమూర్తులు, ఎంపి.రమేష్, వి.వెంకటేశ్వర్లు, జీ వి ఎస్ ఎన్ మూర్తి జె.రాంప్రసాద్, ఫిజియోథెరపి పి.వేణు, సెంటిమెరిస్ లెప్రసి సెంటర్ సిస్టర్ సెలీన్, ఎ.పెద్దిరాజు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ సి హెచ్ రంగసాయి, తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలి -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, పచ్చదనం పెంపొందించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమానికి ఎనలేని ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. వనమహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న పనులతో పాటు, ధరణి దరఖాస్తులు, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, ఉద్యోగుల సాధారణ బదిలీలు తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. వర్షాలు ఒకింత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం విస్తారంగా కురుస్తున్నందున పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ఇది ఎంతో అనుకూలమైన సమయమని సీఎస్ అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అనువైన స్థలాలను గుర్తించి విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని కార్యోన్ముఖులను చేశారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయించాలని, ఆగస్టు నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా నూటికి నూరు శాతం మొక్కలు నాటేలా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలన్నారు. ముఖ్యంగా అటవీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖలు వనమహోత్సవం విజయవంతంలో క్రియాశీలకపాత్ర పోషించాలన్నారు. గ్రామాలను దత్తత తీసుకుని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా వివిధ వర్గాల వారిలో స్ఫూర్తిని పెంపొందించాలని కలెక్టర్లకు సూచించారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, అవెన్యూ ప్లాంటేషన్, సంపద వనాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎక్కడైనా లోపాలు ఉంటే సరిదిద్దాలని అన్నారు. నర్సరీలలో అందుబాటులో ఉన్న మొక్కలను అవసరమైన ప్రదేశాలకు చేరవేస్తూ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాగా, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమాన్ని అన్ని జిల్లాలలో విజయవంతంగా అమలు చేస్తూ, ప్రభుత్వ లక్ష్యం సిద్ధించేలా అంకితభావంతో కృషి చేయాలని సీఎస్ సూచించారు. ఇప్పటికే మహిళలను భాగస్వాములు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల నేతృత్వంలో మౌలిక సదుపాయాల మెరుగుదల పనులు చేపట్టడంతో పాటు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యతలను కూడా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని గుర్తించారు. మహిళలు ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారని, మరో నెల రోజుల్లోపు రెండవ జత స్కూల్ యూనిఫామ్ లను కూడా కుట్టించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు డెయిరీ, పౌల్ట్రీఫామ్, క్యాంటీన్ వంటి యూనిట్లు స్థాపించేందుకు, చిన్న తరహా పరిశ్రమలు, స్థానిక పరిస్థితులకు అనువుగా ఉండే వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వపరంగా తోడ్పాటును అందించాలన్నారు. జిల్లా, మండల సమాఖ్య, డీపీఎంలు, ఏపీఎంలు అందరితో తక్షణమే సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని, మహిళా సంఘాల సభ్యులకు మహిళా శక్తి కార్యక్రమం గురించి క్షేత్రస్థాయి వరకు విస్తృత అవగాహన కలిగేలా చూడాలని, ఈ కార్యక్రమాన్ని అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని సీ.ఎస్ సూచించారు. అన్ని శాఖలు భాగస్వాములవుతూ, పరస్పరం సమన్వయంతో పని చేయాలన్నారు. మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకునేలా, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని వారికి అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీ రుణ సదుపాయం కల్పించడం, ఉత్పత్తి చేసిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని, 16 రకాల యూనిట్లు ఇందులో భాగమని తెలుపుతూ, ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సీ.ఎస్ సూచించారు. ఇదిలా ఉండగా, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని, సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వంటగది, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, వర్షపు నీరు, మురుగు జలాలు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా, అతిసారా, విషజ్వరాలు వంటి వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశాలు, ఎ.ఎన్.ఎంలు, ఇతర సిబ్బంది క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా పని చేయాలని, ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగం సంబంధించి ఎరువులకు ఎలాంటి కృత్రిమ కొరత లేకుండా చూడాలని, రైతు భరోసా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు నేస్తం ప్రోగ్రాముల ద్వారా రైతులకు కావలసిన సలహాలు, నూతన సాగు విధానాలపై ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులలో పూర్తి కాని పనులను వెంటనే చేయాలని తెలిపారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే, ఉద్యోగుల సాధారణ బదిలీలను కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిబంధనలను పాటిస్తూ ఈ నెల 20 వ తేదీ లోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని సీ.ఎస్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, జెడ్పి సీ.ఈ.ఓ ఉష, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ చక్రవర్తి తరుణ్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, సీపీఓ మల్లికార్జున్, మెప్మా పీడీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.